RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -206 పేజీలు - 08 వెల - 04/-

శుక్రవారం 23 మే 2025



# ఢిల్లీకి సిఎం

## ఢిల్లీకి వెళ్లిన సిఎం చంద్రబాబు - రెండురోజుల పాటు అక్కడే మకాం

## కేంద్రమంత్రులు పలువురితో భేటీలు

**అమరావతి,, మే 22ఆంధ్ర ప్రగతి:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. శుక్ర, శనివారాల్లో పలువురు కేంద్రమంత్రులను ఢిల్లీలో కలవనున్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు బయలుదేరి వెళ్లారు. గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు. శుక్రవారం రక్షణ, హోం, ఆర్థిక, జలశక్తి, ఎలక్ట్రానిక్స్ ఐటీ, శాస్త్ర సాంకేతిక, వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రులతో సమావేశం కానున్నారు. మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్, నీటి వనరుల నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంపై దృష్టి సారించనున్నారు. నూతన క్రిమినల్ చట్టాల అమలు తీరుతెన్నులపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్వహించే సమీక్షకు సీఎం చంద్రబాబు హాజరు కానున్నారు. శుక్రవారం ఉదయం 10గంటలకు పునరుత్పాదక ఇంధన శాఖా మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశం అవుతారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఏపీకి సహకారం అందించాలని కోరనున్నారు. ఉదయం 11 గంటలకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమవుతారు. ఃఇఒ డిఫెన్స్ కాంప్లెక్స్, ఊంఒ-ంఓఅం కార్యక్రమం, ఆంధ్రప్రదేశ్‌లో వ్యూహాత్మక రక్షణ, ఏరోస్పేస్ ప్రాజెక్టులపై చర్చించనున్నారు. మధ్యాహ్నం 12గంటలకు జలశక్తి శాఖా మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అవుతారు. మధ్యాహ్నం 1 గంటకు చంద్రబాబును సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ కలవనున్నారు. సాయంత్రం 3 గంటలకు ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చిస్తారు.

మిగతాది 2లో...

## తెలుగు రాష్ట్రాలకు నీటి విడుదల

తెలుగు రాష్ట్రాలకు కృష్ణా జలాలు: కేఆర్ఎంబీ కీలక ఉత్తర్వులు

ఏపీకి 4, తెలంగాణకు 10.26 టీఎంసీలు కేటాయింపు

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఆదేశాలు జారీ

శ్రీశైలం, సాగర్‌లో నీటి వినియోగానికి నిర్దిష్ట స్థాయిలు



2లో

## గ్రామీణులతో పవన్ కల్యాణ్

# మాటా మంతి



- వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిన పవన్ కల్యాణ్ ..
- మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి నేరుగా వెండితెరను
- వేదికగా రావివలస గ్రామస్తులతో మాట్లాడిన పవన్ కల్యాణ్
- పవన్‌కు సమస్యలు విన్నవించిన గ్రామస్తులు
- అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్న పవన్ కల్యాణ్

2లో

## పాకిస్థాన్‌ను మోకాళ్లపై

# కూర్చోబెట్టాం

సిందూరం తుడిచిన వాళ్లకు ఆపరేషన్ సిందూర్‌తో జవాబిచ్చాం

ఉగ్రవాదులను ఉసిగొల్పితే ఇక అంతే సంగతులు

మరోమారు పాక్‌ను హెచ్చరించిన ప్రధాని మోడీ

రాజస్థాన్ బికనీర్ వేదికగా పలు స్టేషన్లకు వర్చువల్‌గా ప్రారంభం



2లో



## ఈడీ అన్ని హద్దులూ మీరుతోంది.

### సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

తమిళనాడు మద్యం కేసులో ఈడీ దర్యాప్తుపై స్టే

ప్రభుత్వ పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ, మే 22ఆంధ్ర ప్రగతి:**

తమిళనాడులోని ప్రభుత్వ మద్యం దుకాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చేపట్టిన దాడుల విషయంలో సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈడీ “అన్ని హద్దులూ మీరుతోందని”, సమాఖ్య పాలన భావనను ఉల్లంఘిస్తోందని వ్యాఖ్యానిస్తూ, అవినీతి ఆరోపణలపై తదుపరి చర్యలను తక్షణమే నిలిపివేయాలని గురువారం ఆదేశించింది. మిగతాది 2లో...

## రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం

# కనుమరుగు

## చంద్రబాబు ఏడాది పాలనపై జగన్

- ఏడాది కాలంలోనే చంద్రబాబు
- రూ.1.37 లక్షల కోట్ల అప్పు చేశారన్న జగన్
- లిక్కర్, ఇసుక, మైనింగ్‌లో భారీగా మాఫియా నడుస్తోందని వ్యాఖ్య
- ఈనాడు, కొన్ని మీడియా సంస్థలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన జగన్
- విద్యుత్ కొనుగోళ్లలోనూ పెద్ద స్కామ్ జరిగిందని ఆరోపణ

**అమరావతి, మే 22ఆంధ్ర ప్రగతి:**

తెలుగుదేశం ప్రభుత్వ ఏడాది పాలనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం గత 12 నెలల్లో రాష్ట్రాన్ని అవినీతి, అప్పుల ఊబిలోకి నెట్టిందని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. తన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు కూడా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

మిగతాది 2లో...



## నిర్దోషిత్వం నిరూపించుకోండి

వైఎస్సార్ లాగా జగన్ ఆ మాట ఎందుకు చెప్పలేకపోతున్నారు?: షర్మిల

మద్యం కేసులో తప్పు చేయకుంటే జగన్ ఎందుకు వెనుకాడుతున్నారన్న షర్మిల

ఏ విచారణకైనా సిద్ధమని జగన్ ఎందుకు చెప్పడం లేదని నిలదీత



2లో

## వాషింగ్టన్‌లో ఇజ్రాయెల్ దౌత్య సిబ్బందిపై

# కాల్పులు, ఇద్దరు మృతి

క్యాపిటల్ యూదు మ్యూజియం దగ్గర ఘటన, నిందితుడు ఎలియాస్ రోడ్రిగ్జ్ అరెస్ట్

అరెస్ట్ సమయంలో “ఫ్రీ పాలస్తీనా” అంటూ నిందితుడి నినాదాలు

హత్యలను తీవ్రంగా ఖండించిన భారత విదేశాంగ మంత్రి జైశంకర్

యూదు వ్యతిరేక చర్యేనన్న ట్రంప్

2లో



# కేసీఆర్‌కు కవిత సంచలన లేఖ

**హైదరాబాద్,, మే 22ఆంధ్ర ప్రగతి:**

తెలంగాణ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అధినేత, తన తండ్రి కేసీఆర్ తీరుపట్ల ఎమ్మెల్సీ కవిత ధిక్కార స్వరం వినిపించారు. పార్టీ తీరుపై నేరుగా కేసీఆర్‌కే ప్రశ్నలు సంధించారు కవిత. తన సందేహాలను వ్యక్తం చేస్తూ గురువారం నాడు కేసీఆర్‌కు సంచలన లేఖ రాశారు కవిత. ఈ లేఖలో బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ వ్యవహారాన్ని పరోక్షంగా ప్రస్తావించారు కవిత. ఇంకా ఈ లేఖలో ఆమె ఏమన్నారు.. కేసీఆర్‌కు ఎలాంటి ప్రశ్నలు సంధించారనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం..



%బీఆర్ఎస్ నిర్ణయాలు, వ్యవహారాలపై సూటిగా ప్రశ్నలు సంధిస్తూ పార్టీ అధినేత కేసీఆర్‌కు లేఖ రాశారు ఎమ్మెల్సీ కవిత. పార్టీ లీడర్స్‌కి యాక్సెస్ ఇవ్వడం లేదంటూ కవిత తన లేఖలో ఆరోపించారు. మై డియర్ డాడీ అంటూ కేసీఆర్‌కు లేఖ రాసిన కవిత.. బీజేపీతో బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరుపై తన సందేహాలను వ్యక్తం చేశారు. బీజేపీతో పొత్తు అంశంపై సిల్వర్ జూబ్లీ సభలో కూడా క్లారిటీ ఇవ్వలేదన్నారు. బీజేపీ మీద రెండు నిమిషాలే మాట్లాడారని.. ఆ పార్టీపై ఇంకా బలంగా మాట్లాడాల్సిందని కవిత అభిప్రాయపడ్డారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తుమిగతాది 2లో...

# రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కనుమరుగు

(మొదటి పేజీ తరువాయి)
తెలుగుదేశం ప్రభుత్వ ఏడాది పాలనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం గత 12 నెలల్లో రాష్ట్రాన్ని అవినీతి, అప్పుల ఊబిలోకి నెట్టిందని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. తన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు కూడా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

### సంక్షేమం గాలికి.. అటకెక్కిన అభివృద్ధి

ఎన్నికల ముందు సంపద సృష్టిస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని మోసాలతో నింపేశారని జగన్ విమర్శించారు. "కాగ్ నివేదికను పరిశీలిస్తే అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదు, సంక్షేమం ఊసే లేదు. ఈ సంవత్సర కాలంలో పెట్టుబడులు తగ్గాయి, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించింది. రాష్ట్ర ఖజానాకు ఆదాయం రావడం లేదు. అదంతా బాబు అనుకూల గజదొంగల జేబుల్లోకి వెళ్తోంది" అని ఆరోపించారు. తమ హయాంలో కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడిపించామని, అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజలకు మంచి పరిపాలన అందించామని అన్నారు.

### అప్పుల కుప్పగా మార్చారు

చంద్రబాబును 'అప్పుల సమ్రాట్' గా అభివర్ణించిన జగన్.. కేవలం 12 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని ఆర్థికంగా అతలాకుతలం చేశారని ఆరోపించారు. "కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో 13.76 శాతం పెరుగుదల కనిపిస్తే, రాష్ట్ర రెవెన్యూలో కేవలం 3.8 శాతం మాత్రమే వృద్ధి ఉంది. మా ఐదేళ్ల పాలనలో రూ. 3,32,671 కోట్ల అప్పు చేస్తే, చంద్రబాబు కేవలం 12 నెలల్లోనే రూ. 1,37,546 కోట్ల అప్పు చేశారు. మేము ఐదేళ్లలో చేసిన అప్పును చంద్రబాబు ఏడాదిలోనే చేసి చూపించారు. అప్పులు తేవడంలోనూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారు" అని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### మీడియాపై ధ్వజం

కొన్ని మీడియా సంస్థల తీరుపై జగన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "ఈనాడు, టీవీ5, ఆంధ్రజ్యోతి ఒక మాఫియాలా తయారయ్యాయి. సెకీకి సన్మానం అంటూ ఈనాడు నా ఫోటోతో ఒక కథనం ప్రచురించింది. వాస్తవానికి 2021 డిసెంబర్‌లో ఏపీతో సెకీ ఒప్పందం జరిగితే, ఆ తర్వాత రెండేళ్లకు సెకీ చైర్మన్ నియామకం జరిగింది. కానీ, ఈనాడు తప్పుడు కథనాలు రాస్తోంది. ఈనాడు పేపర్‌ను టాయిలెట్ పేపర్‌కు ఎక్కువ, టిష్యూ పేపర్‌కు తక్కువగా చూడాలి. 'దున్నపోతు ఈనితే.. దూడను కట్టేసినట్లు' ఉంది ఈనాడు తీరు. మీడియా అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలి" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### స్కాములకు అడ్డాగా రాష్ట్రం

రాష్ట్రంలో లిక్కర్, ఇసుక, క్వార్ట్జ్, మైనింగ్, సిలికా వంటి అన్ని రంగాల్లో మాఫియాలు రాజ్యమేలుతున్నాయని జగన్ ఆరోపించారు. "మైనింగ్ నుంచి రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా రావడం లేదు. చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెడుతున్నారు. 4 గంటల పీక్ అవర్ కోసమంటూ 24 గంటలకు యూనిట్‌కు రూ.4.60 చొప్పున విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకున్నారు. మా హయాంలో రూ.2.49కే విద్యుత్ కొన్నాం, రాష్ట్ర ఖర్చు తగ్గించాం. ఇప్పుడు విద్యుత్ కొనుగోలులోనూ పెద్ద స్కామ్ జరిగింది" అని ఆయన వివరించారు. ఉర్సా అనే సంస్థకు బిడ్ లేకుండా రూ.2 వేల కోట్ల విలువైన భూమిని అప్పనంగా కట్టబెట్టారని, అమరావతి పేరుతో దోపిడీ స్కాములకు పరాకాష్టగా నిలిచిందని జగన్ ఆరోపించారు. తాము కూటమి ప్రభుత్వం గురించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే ప్రయత్నం చేస్తున్నామని, తమ యుద్ధం చంద్రబాబుతోనే కాకుండా, చెడిపోయిన ఎల్లో మీడియాతో కూడా అని ఆయన వ్యాఖ్యానించారు.

# వాషింగ్టన్‌లో ఇజ్రాయెల్ దౌత్య సిబ్బందిపై కాల్పులు, ఇద్దరు మృతి

**హత్యలను తీవ్రంగా ఖండించిన భారత విదేశాంగ మంత్రి జైశంకర్ -ఇది యూదు వ్యతిరేక చర్యేనన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్**

**న్యూఢిల్లీ, మే 22ఆంధ్ర ప్రగతి:**
అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇజ్రాయెల్‌కు చెందిన ఇద్దరు దౌత్య కార్యాలయ సిబ్బందిని ఓ దుండగుడు కాల్చి చంపడం తీవ్ర కలకలం రేపింది. నిందితుడిని అదుపులోకి తీసుకునే సమయంలో "ఫ్రీ పాలస్తీనా" అంటూ నినాదాలు చేయడం గమనార్హం. ఈ దారుణ హత్యలను భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తీవ్రంగా ఖండించారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.
వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ యూదు మ్యూజియం సమీపంలో బుధవారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. మ్యూజియంలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తున్న ఇజ్రాయెల్ దౌత్య సిబ్బంది (ఒక పురుషుడు, ఒక మహిళ)పై నిందితుడు కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో వారు అక్కడికక్కడే మృతి చెందారు. నిందితుడిని చికాగోకు చెందిన 30 ఏళ్ల ఎలియాస్ రోడ్రిగ్జ్‌గా గుర్తించారు.
ఈ హత్యలను భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తీవ్ర పదజాలంతో ఖండించారు. "వాషింగ్టన్ డీసీలో ఇజ్రాయెల్ దౌత్యవేత్తల హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. వారి కుటుంబ సభ్యులకు, సహోద్యోగులకు మా ప్రగాఢ సానుభూతి. దోషులను చట్టం ముందు నిలబెట్టి శిక్షించాలి" అని జైశంకర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు. జైశంకర్ పోస్టుకు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సేర్ స్పందిస్తూ, "ధన్యవాదాలు, ప్రియ మిత్రమా!" అని బదులిచ్చారు.

### ట్రంప్ ఆగ్రహం, దర్యాప్తు

ఈ దారుణ ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ద్వేషానికి, రాడికలిజానికి అమెరికాలో స్థానం లేదు. ఈ హత్యలు యూదు వ్యతిరేకతతో జరిగినవే. ఇలాంటి భయంకరమైన ఘటనలు తక్షణమే ఆగాలి" అని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు.
అధికారులు ఈ ఘటన వెనుక ఉన్న ఉద్దేశ్యం, ఏదైనా ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇజ్రాయెల్ కూడా తమ దౌత్య కార్యాలయాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసినట్లు సమాచారం.

# పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం

**జయపుర, మే 22ఆంధ్ర ప్రగతి:**



మన మహిళల సిందూరాన్ని తుడిచిన వాళ్లను మట్టిలో కలిపేశామని ప్రధాని మోడీ అన్నారు. మన భద్రతా బలగాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాయని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ను ఉద్దేశించి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్విస్తున్నారని అన్నారు. రాజస్థాన్‌లో పర్యటిస్తున్న సందర్భంగా బికనీర్‌లో ఏర్పాటు చేసిన సభలో పహల్గామ్ గురించి మాట్లాడుతూ.. ఉద్వేగపూరితంగా ప్రసంగం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను అంతం చేశామని తెలిపారు. కేంద్రం త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందని గుర్తుచేశారు. మన దళాలు చక్ర వ్యూహాలు పన్ని శత్రువులను ఉక్కిరిబిక్కిరి చేశాయని తెలిపారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్ర దాడికి జవాబుగా 22 నిమిషాల్లోనే ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు చెప్పారు. భారత్‌లో రక్తపుటేర్లు పారించిన వాళ్లను ముక్కలు.. ముక్కలు చేసినట్లు మోడీ పేర్కొన్నారు. మే 7న చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా మరియు హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద గ్రూపులతో అనుబంధంగా ఉన్న దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఉగ్రవాదంపై పోరాటానికి భారతదేశం ఐక్యంగా ఉందని చెప్పారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి 140 కోట్ల మంది భారతీయులను కదిలించిందన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల గుండెపై దాడి చేశామన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ నివ్వడంతోనే ఇదంతా జరిగిందని మోడీ చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదులు.. అమాయకులను లక్ష్యంగా చేసుకున్నారని.. మతం ఆధారంగా వేరు చేసి.. మహిళల నుదిటిపై ఉన్న సిందూరాన్ని తుడిచేశారని.. దానికి ప్రతీకారంగానే మన దళాలు వాళ్లను మట్టిలో పాతిపెట్టేశారన్నారు. 140 కోట్ల మంది భారతీయుల హృదయాలను గాయపరిచారు.. అందుకే వాళ్లను ముక్కలు.. ముక్కలు చేశామని వెల్లడించారు. కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాదుల శిబిరాలు నాశనం అయినట్లు చెప్పారు. త్రివిధ దళాల దెబ్బకు పాకిస్థాన్ వెనక్కి తగ్గిందని తెలిపారు. ఇక అణు బాంబుల భయానికి భారతదేశం వెనుకాడదని మరోసారి మోడీ స్పష్టం చేశారు.'సిందూరం భగ్గుమంటే దాని ఫలితం ఎలా ఉంటుందో అందరూ చూశారు. ఏప్రిల్ 22న ఉగ్రదాడికి ప్రతిగా 22 నిమిషాల్లో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాం. ఉగ్రమూకలను మట్టిలో కలిపేశాం. నా సిరల్లో రక్తం కాదు సిందూరం ప్రవహిస్తోంది. పాక్‌లోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఐసీయూలో ఉంది. అణుబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదు. పాక్‌తో ఎలాంటి వాణిజ్యం, చర్చలు ఉండవు. చర్చల మాట అంటూ వస్తే.. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించే. ఉగ్రదాడి జరిగితే.. పాక్ ఆర్మీ, ఆర్థికవ్యవస్థ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మనం స్పష్టంచేశాం. మన దేశానికి న్యాయంగా చెందాల్సిన నీరు ఇక పాక్‌కు ప్రవహించదు. భారత ప్రజల జోలికివస్తే.. గట్టి గుణపాఠం తప్పదు' అని గట్టి హెచ్చరికలు చేశారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీ కృషి జరుగుతోంది. ఈ దిశగా గత 11 ఏళ్లుగా అవిశ్రాంతంగా పనిచేశాం. భారత రైలు నెట్‌వర్క్ ఆధునికీకరిస్తున్నాం. వేగం, పురోగతికి వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రతీకలు అంటూ కేంద్ర ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునర్నిర్మించిన దేశ్‌నోక్ స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే బికనేర్-ముంబయి ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే దేశ్‌నోక్‌లోని కర్ణిమాత ఆలయంలో పూజలు చేశారు. ఇక అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 18 రాష్ట్రాల్లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ స్టేషన్లను రాజస్థాన్ నుంచి వర్చువల్‌గా మోడీ ప్రారంభించారు. కొత్త స్టేషన్లను జాతికి అంకితమిచ్చారు. ఇందులో తెలంగాణలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఏపీలోని సూళ్లూరుపేట అమృత్ భారత్ స్టేషన్‌ను కూడా ప్రారంభించారు. యూపీలో 19, గుజరాత్‌లో 18, మహారాష్ట్రలో 15, రాజస్థాన్‌లో 8 అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ పాల్గొన్నారు. అంతకుముందు బికనీర్‌లోని కర్ణిమాత ఆలయాన్ని ఆయన సందర్శించారు. అమ్మవారికి ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారి తీర్థ ప్రసాదాలను ఆలయ పూజారులు.. ప్రధాని మోదీకి అందజేశారు. అనంతరం బికనీర్ ఎయిర్ బేస్‌ను మోదీ సందర్శించారు. మరోవైపు బికనీర్ సమీపంలో పాలనా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారిగా ప్రధాని మోదీ రాజస్థాన్‌లో పర్యటించారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకు ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని బికనీర్ ఎయిర్ బేస్‌ను సందర్శించడం గమనార్హం.

# కేసీఆర్‌కు కవిత సంచలన లేఖ

(మొదటి పేజీ తరువాయి)
పెట్టుకుంటారేమో అనే చర్చ మొదలైందన్నారు కవిత. తాను సఫర్ అయ్యాను కదా.. బహుశా అందుకని కావొచ్చు అని కవిత తన లేఖలో పేర్కొన్నారు. బీజేపీని ఇంకొంచెం టార్గెట్ చేయాల్సిందని కవిత తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు.
కాంగ్రెస్‌పై గ్రాస్‌రూట్స్‌లో నమ్మకం పోయిందన్న కవిత.. బీజేపీ ఆల్టర్‌నేటివ్ అనే ఆలోచనను మన కేడర్ చెబుతోందన్నారు. 'ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనం పోటీ చేయకుండా.. బీజేపీకి హెల్ప్ చేశామనే మెసేజ్ కాంగ్రెస్ బలంగా తీసుకెళ్లింది. కేసీఆర్ యాక్సెస్ దొరకడం లేదని, సెలెక్టివ్ యాక్సెస్ అని జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్లు, ఎమ్మెల్యే స్థాయి నేతలు బాధపడుతున్నారు. అందరికి అందుబాటులో ఉండేలా ప్రయత్నించండి. వరంగల్ సభలో ఉద్యమ నేతలకు సరైన ప్రాధాన్యం దక్కలేదు. 2001 నుంచి మీతో ఉన్నవారికి మాట్లాడే అవకాశం ఇస్తే బావుండేది. పాత ఇన్‌చార్జ్‌లకే బాధ్యతలు ఇవ్వడం కూడా కేడర్‌కు నచ్చలేదు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్నవారికి.. నేరుగా పార్టీ ఆఫీసు నుంచే బీ ఫామ్స్ ఇవ్వాలి. వరంగల్ సభలో ఉర్దూలో మాట్లాడలేదు, వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం అంశాన్ని విస్మరించారు.' అని కవిత తన లేఖలో సంచలన అంశాలను ప్రస్తావించారు.
వాస్తవానికి కవిత అమెరికాకు వెళ్లడానికి ముందే కేసీఆర్‌కు లేఖ రాసినట్లు కాంగ్రెస్ నేత సామ రామ్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఈ అంశాన్ని హైలెట్ చేశారు. ఇప్పుడు ఆ లేఖ వ్యవహారం నిజమని తేలింది.

## గ్రామీణులతో పవన్ కల్యాణ్

# మాటా మంతి

**అమరావతి, మే 22ఆంధ్ర ప్రగతి:**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకునేందుకు ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తన సినీ నేపథ్యానికి తగ్గట్టుగానే, వెండితెరను వేదికగా చేసుకుని ఆయన ప్రజలతో సంభాషించడం విశేషం. ఈ రకమైన కార్యక్రమం దేశంలోనే మొదటిదని చెబుతున్నారు .ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం నాడు అమరావతిలోని మంగళగిరిలో ఉన్న తన అధికారిక నివాసం నుంచి శ్రీకాకుళం జిల్లా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. 'మన ఊరు-మాట మంతి' పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా టెక్కలిలోని ఒక సినిమా థియేటర్‌లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. టెక్కలి మండలం రావివలస గ్రామానికి చెందిన ప్రజలు థియేటర్‌లో కూర్చుని తమ సమస్యలను పవన్ కళ్యాణ్‌కు నేరుగా వివరించారు. ఈ సందర్భంగా, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతి గురించి పవన్ కళ్యాణ్ ఆరా తీశారు. గ్రామస్థులు లేవనెత్తిన పలు సమస్యలను సావధానంగా విన్న ఆయన, వాటి తక్షణ పరిష్కారానికి అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సంగతి తెలిసిందే.

# ఈడీ అన్ని హద్దులూ మీరుతోంది.

(మొదటి పేజీ తరువాయి)
కేసు విచారణను వెకేషన్ తర్వాత చేపడతామని పేర్కొంది.మద్యం రవాణా, బార్ లైసెన్సుల మంజూరు, బాటిల్ తయారీ సంస్థలు మరియు డిస్టిలరీలతో కుమ్మక్కై నిధుల దుర్వినియోగం ద్వారా లెక్కల్లో చూపని నగదును ఆర్జించారన్న ఆరోపణలపై ఈడీ మార్చిలోనూ, గత వారంలోనూ తమిళనాడులోని ప్రభుత్వ మద్యం దుకాణాలపై దాడులు నిర్వహించింది. ఈ దాడుల సమయంలో అనేక మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని, వాటిలోని డేటాను క్లోన్ చేశారని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం, "మీరు వ్యక్తులపై కేసులు నమోదు చేయవచ్చు... కానీ కార్పొరేషన్లపైన ఎలా చేస్తారు? మీ ఈడీ అన్ని హద్దులూ మీరుతోంది!" అంటూ తీవ్రంగా వ్యాఖ్యానించింది. ఈడీ చర్యలకు అనుమతిస్తూ మద్రాస్ హైకోర్టు ఏప్రిల్ 23న ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ డీఎంకే నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం, రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ (టాస్మాక్) సుప్రీంకోర్టును ఆశ్రయించాయి.సుప్రీంకోర్టు తాజా ఆదేశాలను డీఎంకే స్వాగతించింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలకు ఇది గట్టి దెబ్బ అని డీఎంకే నేత ఆర్ఎస్ భారతి వ్యాఖ్యానించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష నేతలు, పార్టీలను లక్ష్యంగా చేసుకునేందుకు కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తోందని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ ఆరోపణలు, దర్యాప్తులు రాజకీయంగా మరింత వేడిని రాజేస్తున్నాయి.

# నిర్దోషిత్వం నిరూపించుకోండి

**అమరావతి,, మే 22ఆంధ్ర ప్రగతి:**
వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మద్యం కేసులో తాను నిర్దోషినని చెబుతున్న జగన్, తన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి గారిలా 'తప్పుంటే ఉరితీయండి' అని ధైర్యంగా ఎందుకు ప్రకటించడం లేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఏ విచారణకైనా సిద్ధమని చెప్పలేని పరిస్థితిలోనే జగన్ ఉన్నారని షర్మిల ఆరోపించారు.
రాష్ట్రంలో మద్యం విధానానికి సంబంధించి వస్తున్న ఆరోపణలపై వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పందిస్తూ, తాను ఏ తప్పూ చేయలేదని అంటున్నారని షర్మిల గుర్తుచేశారు. "మీరు నిజంగా నిర్దోషి అయితే, మీ తండ్రి రాజశేఖరరెడ్డి గారిలా 'నా తప్పుంటే నన్ను ఉరితీయండి' అని ఎందుకు చెప్పలేకపోతున్నారు? ఏ విచారణకైనా సిద్ధమని, సీబీఐతోనా లేక సిట్టింగ్ జడ్జితోనా దర్యాప్తు చేయించుకోమని మీరు ఎందుకు ధైర్యంగా చెప్పడం లేదు?" అని షర్మిల నిలదీశారు. అసెంబ్లీ వేదికగా రికార్డుల్లో ఈ విషయాన్ని చెప్పాలని, అలా చెప్పలేకపోవడమే ఆయన తప్పుచేశారనడానికి నిదర్శనమని ప్రజలు భావిస్తున్నారని ఆమె అన్నారు.
పోలీసుల గురించి జగన్ చేసిన వ్యాఖ్యలను కూడా షర్మిల తీవ్రంగా ఖండించారు. "గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి, పోలీసుల బట్టలు ఊడదీస్తాం, తరిమి తరిమి కొడతాం, విదేశాలకు వెళ్లినా వదిలిపెట్టం వంటి మాటలు మాట్లాడటం తగదు" అని షర్మిల పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో పోలీసు వ్యవస్థను జగన్ ఎలా వాడుకున్నారో, ముఖ్యంగా రఘురామ వంటి వారి విషయంలో ఎలా ప్రవర్తించారో ప్రజలు మర్చిపోలేదని ఆమె వ్యాఖ్యానించారు. అలాంటిది ఇప్పుడు పోలీసుల గురించి తక్కువ చేసి మాట్లాడటం సరికాదని హితవు పలికారు.అసెంబ్లీ సమావేశాలకు జగన్ ఎందుకు హాజరు కావడం లేదని షర్మిల ప్రశ్నించారు. కనీసం మీడియా సమావేశంలోనైనా, మద్యం అమ్మకాలను కేవలం నగదు రూపంలోనే ఎందుకు చేశారనే దానికి ప్రజలు సమాధానం ఆశిస్తున్నారని, ఆ విషయం చెప్పకుండా దాటవేస్తున్నారని విమర్శించారు. తన చుట్టూ ఉన్నవారంతా మంచివారని, మచ్చలేని వారని చెప్పడం, సీబీఐ చేత దోషిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాశ్ రెడ్డి వంటి వారిని 'అమూల్ బేబీ', 'చిన్నవాడు', 'ఏమీ తెలియదు' అంటూ పక్కన పెట్టుకుని తిరగడాన్ని షర్మిల తప్పుబట్టారు. "అలాంటి వారికి మీరు ఇచ్చే సర్టిఫికెట్లు ఎవరికి కావాలి? నిజంగా నిర్దోషి అయితే, వ్యవస్థలో నిరూపించుకోవడానికి మార్గాలున్నాయి, కానీ మీరు ఆ పని చేయడం లేదు" అని షర్మిల అన్నారు. ఈ వైఖరే జగన్ దోషి అనే భావనను ప్రజల్లో కలిగిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు.

# తెలుగు రాష్ట్రాలకు నీటి విడుదల




**న్యూఢిల్లీ, మే 22ఆంధ్ర ప్రగతి:**
వేసవి దృష్ట్యా పెరుగుతున్న నీటి అవసరాలను పరిగణలోకి తీసుకుని, తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కృష్ణా జలాలను విడుదల చేయడానికి కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) నిర్ణయం తీసుకుంది. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.వేసవి తాగునీటి అవసరాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు 4 టీఎంసీలు, తెలంగాణ రాష్ట్రానికి 10.26 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు కేఆర్ఎంబీ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నీటి వినియోగానికి సంబంధించి ప్రాజెక్టులలో నీటిమట్టాలపై కూడా బోర్డు స్పష్టతనిచ్చింది. శ్రీశైలం జలాశయంలో 800 అడుగుల వరకు, నాగార్జున సాగర్ ప్రాజెక్టులో 505 అడుగుల వరకు నీటిని వాడుకోవడానికి అనుమతించింది.ఆంధ్రప్రదేశ్ అవసరాల కోసం నాగార్జున సాగర్ కుడి కాల్వ ద్వారా రోజుకు 5,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కేఆర్ఎంబీ తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ నీటి విడుదలతో వేసవిలో తాగునీటి సమస్య కొంతమేర తీరుతుందని భావిస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో నీటి నిల్వ విషయంలో కూడా బోర్డు కీలకమైన సూచన చేసింది. జులై నెలాఖరు వరకు శ్రీశైలం జలాశయంలో కనీసం 800 అడుగుల నీటిమట్టాన్ని కొనసాగించాలని తమ ఉత్తర్వుల్లో స్పష్టంగా తెలిపింది. ఈ నిర్ణయాలు తక్షణమే అమల్లోకి వస్తాయని బోర్డు వర్గాలు వెల్లడించాయి.

# ఢిల్లీకి వెళ్లిన సిఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)
సాయంత్రం 4 గంటలకు కేంద్ర హోం మంత్రి అధ్యక్షతన కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై సమీక్షకు హాజరుకానున్నారు. రాత్రి 9గంటలకు చంద్రబాబును కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కలవనున్నారు. 24వ తేదీన భారత్ మండపంలో జరిగే నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశానికి సీఎం చంద్రబాబు, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ హాజరుకానున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక



# యోగ ఆంధ్రా యాప్ లో 7లక్షల మందిని రిజిస్టర్ చేయించండి

**-ప్రతి మండలంలో 200 మంది యోగ శిక్షకులుగా శిక్షణ ఇవ్వాలి.-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 22:**
మానవ దైనందిన జీవితంలో యోగాకు అత్యధిక ప్రాముఖ్యత ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి ధ్రువీకరించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యోగా కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చిందని... ఈ మేరకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో యోగ ఆంధ్రా - 2025 కార్యక్రమాల అమలుపై ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, స్పెషల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు యోగ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన తీసుకొస్తూ కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం సూచించిందన్నారు. ఈ మేరకు జిల్లాలో 7 లక్షల మందిని యోగ ఆంధ్రా యాప్ ఈ నెల 27వ తేదిలోగా నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 2014లో ఐకారాజ్య సమితి జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించేలా తీర్మానం చేయడం జరిగిందన్నారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం జూన్ 21వ తేది నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ సంవత్సరం జూన్ 21వ తేదీన వైజాగ్ లో జరిగే అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21వ తేది నుండి ఒక నెల రోజుల పాటు యోగాంధ్ర మాసోత్సవ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లా నుండి గుర్తించిన యోగ గురువులు, శిక్షకులకు ఢిల్లీలోని మొరార్జీ దేశాయ్ యోగ ఇన్స్టిట్యూట్ నుండి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ పొందిన శిక్షకులు మండల స్థాయిలో 200 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని... ఈ అంశంలో మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ పట్టణాల్లో జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో యోగా నేపథ్యానికి సంబంధించి ఆకర్షణీయమైన పెయింటింగ్స్ వేయించాలని మున్సిపల్ కమీషనర్లను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా 4 పర్యాటక ప్రాంతాల్లో కూడా యోగ ఆంధ్రా కార్యక్రమాలు నిర్వహించాలని...అందులో శ్రీశైలం దేవస్థానం ప్రాంగణంలో మే 31వ తేదిన, జూన్ 7వ తేదీన మహానంది దేవస్థానం ప్రాంగణంలో, జూన్ 13వ తేదీన బెల్లం గుహల వద్ద, జూన్ 20వ తేదీన పచ్చర్ల జంగిల్ క్యాంప్ లో యోగా నిర్వహణ కార్యక్రమాలకు సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జిల్లా కేంద్రంలో జూన్ 16వ తేదీన 5 వేల మంది విద్యార్థులతో యోగ కార్యక్రమం చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీన కూడా 75 సంవత్సరాలు పైబడిన వారిని కూడా యోగ ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారి కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా ఈ 26వ తేది నుండి 30వ తేది వరకు గ్రామ స్థాయిలో యోగ ఫర్ ఆల్ కాన్సెప్ట్ పై పోటీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పోటీలో గెలుపొందిన విజేతలను జూన్ 2వ తేది నుండి 7వ తేది వరకు మండల స్థాయి జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. మండల స్థాయిలో గెలుపొందినవారు జిల్లా స్థాయిలో జూన్ 9వ తేది నుండి 14వ తేది వరకు జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన వారు విశాఖపట్నంలో ప్రధానమంత్రి పాల్గొనే కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద యోగ ఆంధ్రా-2025 కు సంబంధించి పోస్టర్లను ఏర్పాటు చేసేలా చూడాలన్నారు.

# జిల్లా సమస్యలపై మహానాడులో చర్చించి పరిష్కరించాలి

**-ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి.**

**-సిద్దేశ్వర అలుగు నిర్మాణము త్వరగా పూర్తి చేయాలి. -సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 22:**
నంద్యాల జిల్లాలో అట్టహాసంగా జరుగుతున్న మహానాడులో ప్రజా సమస్యలు ఎక్కడేసిన గొంగళి మాదిరిగా అక్కడే ఉన్నాయని, సిద్దేశ్వర అలుగు నిర్మాణము, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ఇంకా జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యలపై మహానాడులో చర్చించి అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండ్ చేశారు. నంద్యాల సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడుతో పాటు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫక్రుద్దీన్,జిల్లా కార్యవర్గ సభ్యులు కే భాస్కర్,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి. నాగరాముడు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేటి వరకు అమలుపర్చకపోవడం, ప్రజా పాలన అమలుపరుస్తామన్న కూటమి ప్రభుత్వ హామీలను అమలు పరచడంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం టు బనకచెర్లకు నీటిని తరలిస్తానంటూ సాధ్యం కానీ హామీలు ఇచ్చి రాయలసీమ ప్రజలు మభ్యపెడుతున్నారని ఆరోపించారు. రాయలసీమకు తలమానికమైన సిద్దేశ్వరం అలుగునిర్మాణం చేపడితే రాయలసీమ అంతటా సస్యశ్యామలవుతుందని, దీనిపై ప్రస్తుత ఎంపీ బైరెడ్డి శబరి తండ్రి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం పూర్తి చేయాలని రాయలసీమ అంతటా విస్తృతంగా పర్యటించి ప్రభుత్వానికి తగిన నివేదిక ఇచ్చినా నాటి ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోకపోవడం జరిగిందని, కూటమి ప్రభుత్వ పార్లమెంట్ సభ్యురాలిగా ఉన్న బైరెడ్డి శబరి తన నియోజకవర్గ పరిధిలో ఉన్న సిద్దేశ్వరం అలుగు నిర్మాణంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి పూర్తి చేయాలని కోరారు. అలాగే జిల్లా ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలు, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈనెల 31వ తేదీ నిర్వహించనున్న సిద్దేశ్వరం అలుగు నిర్మాణం వద్ద జరుగు ఆందోళన కార్యక్రమానికి సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తమ పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తున్నామని, అదేవిధంగా జిల్లాలో జరుగుతున్న మహానాడులో టీడీపీ ఎమ్మెల్యేలందరూ సిద్దేశ్వరం అలుగు నిర్మానంపై ఒక తీర్మానం చేసి అమలు చేసే విధంగా చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**-జూన్ 10 వ తేదీన నంద్యాల లో దివ్యాంగుల కోసం మెడికల్ క్యాంప్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 22:**
దివ్యాంగుల కోసం జూన్ 10 వ తేదీన నంద్యాల పట్టణంలో ఆధునిక కృత్రిమ పరికరాలు అమర్చే మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలోని ఎంపీ కార్యాలయం ఆవరణలో గురువారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజల నుంచి వినతి పత్రాలు తీసుకున్నారు. తమ సమస్యలకు ప్రభుత్వ అధికారుల ద్వారా పరిస్కారం చూపాలని వందలాది మంది అర్జీదారులు ఎంపీ ఆఫీస్ కు క్యూ కట్టారు. పోలీసు, రెవిన్యూ, తదితర శాఖల ద్వారా తమ అర్జీలకు పరిస్కారం చూపాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ని కోరుతూ వినతి పత్రాలు అందించారు. కొన్ని సమస్యలు ఆయా శాఖల అధికారుల దృష్టికీ ఎంపీ ఫోన్ ద్వారా తీసుకెళ్లి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. మరి కొన్ని వినతులు అధికారుల ద్వారా దశల వారిగా పరిస్కారం చూపుతానని ఎంపీ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. మాజీ సైనికులు, వారి పిల్లల చదువుల కోసం కృషి చేస్తానని, దివ్యాంగులకు వారికీ అవసరమైన పరికరాలు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందిస్తామని ఎంపీ శబరి హామీ ఇచ్చారు.

సీనియర్ పాత్రికేయుడు ఎస్ ఆర్ షరీఫ్ కు ఒక కాలు తొలగించడంతో తమకు సహకరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ని కోరడంతో మీకు తాను అండగా ఉంటూ మీకు ఆధునిక కృతిమ కాలు ఏర్పాటు చేయించి, మూడు కాళ్ళ బ్యాటరీ స్కూటర్ కూడా ఇప్పిస్తానని షరీఫ్ కు ఎంపీ శబరి హామీ ఇచ్చారు.

# చలో విజయవాడ గోడ పత్రిక ఆవిష్కరణ

**-జిల్లా అధ్యక్షుడు నాగేంద్రప్ప.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 22:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయండి. రోడ్లు మరియు రహదారులు ,నీటి పారుదల శాఖ ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర 3వ కౌన్సిల్ సమావేశం గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ 3వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జూన్ 5న విజయవాడలో రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ నాయకత్వంలో జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన బకాయిలు,రాయితీలు, పి ఆర్ సి గురించి చర్చించి భవిష్యత్తులో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం లో ఎలాంటి చర్యలు తీసుకోవాలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి నంద్యాల జిల్లా నుండి అధిక సంఖ్యలో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కౌన్సిల్ సమావేశానికి రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు ఇతర క్యాబినెట్ మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటుగా ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్, సిటీ కార్యదర్శి శ్రీనివాసులు మరియు సంయుక్త కార్యదర్శి విజయ కుమార్ మరియు నీటి పారుదల శాఖ మరియు ఆర్ అండ్ బి అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కిసీపీఐ వినతి.



**ఆంధ్ర ప్రతి నందికొట్కూరు మే 22:** నందికొట్కూర్, మార్కెట్ యార్డు చైర్మన్ పాలక ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రోడ్డు ,భవనాల శాఖ మంత్రివర్యులు బిసి జనార్దన్ రెడ్డి గారికి సిపిఎం బృందం నందికొట్కూరు నియోజవర్గంలో ఉన్న సమస్యల ను పరిష్కరించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది, సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు పి పక్కిరి సాహెబ్, టి గోపాలకృష్ణ, ఉస్మాన్ భాష మాట్లాడుతూ, కర్నూల్ నుండి దోర్నాల వరకు నేషనల్ రోడ్డు వేయడంతో నాగలూటి తర్తూరు పారుమంచాల తరిగోపుల గ్రామాలకు వెళ్లేందుకు బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని, హంద్రీనీవా నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మిడుతూరు మండలానికి సాగునూరు ఇవ్వాలని, అలగనూరు రిజర్వాయర్ గండిపడి ఐదేళ్లు కావస్తున్న నేటికీ గండి పూల్చలేదు వెంటనే గండి పుర్చాలని, నందికొట్కూరు నుండి పగిడాల కేంద్రానికి రోడ్డు తక్షణమే వేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని, నందికొట్కూరు నుండి నంద్యాల జిల్లాకు ఫోర్ లైన్ వేయాలని, మున్సిపాలిటీ పరిధిలోని 29 వార్డులలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, బి ఆర్ ఆర్ నగర్ కాలనీవాసులకు తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని, పొగాకు రైతులకు ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పొగరు రైతులను ఆదుకోవాలని, మార్కెట్ యార్డ్ నుండి కేజీ రోడ్డు మీదగా జమ్మి చెట్టు వరకు డివైడర్స్ వేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని, నాగటూరు ఎత్తిపోతల పథకం ఫేస్ వన్ ఫేస్ టు ద్వారా రైతులకు సక్రమంగా సాగునీరు అందించాలని , తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఆయన వెంటనే స్పందించి మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# ప్రజాభిప్రాయ సేకరణలోని లోపాలను సరిదిద్దండి.

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే, 22:**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పౌర సేవలు, సంక్షేమ పథకాలపై ప్రజా అభిప్రాయ సేకరణలో లోపాలను సరిదిద్దాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రజా అభిప్రాయ సేకరణపై ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పౌర సేవలు, సంక్షేమ పథకాలపై ప్రజా అభిప్రాయ సేకరణలో లోపాలను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుండి వాట్సాప్, ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజా అభిప్రాయాలను సేకరించడం జరుగుతోందన్నారు. అందులో జిల్లాలో ఉన్న దేవాలయాల్లో ప్రజలకు కల్పిస్తున్న సదుపాయాలు, ప్రసాద నాణ్యతపై ప్రజా అభిప్రాయ సేకరణ సంతృప్తికరంగా ఉందని కేవలం దైవ దర్శనం విషయంలో అసంతృప్తిగా ఉన్నట్లు ప్రజలు అభిప్రాయం వెల్లిబుచ్చారన్నారు. అదే విధంగా ఆర్టీసీకి సంబంధించి జిల్లాలో ఏడు డిపోలు, 13 బస్టాండ్లు ఉన్నాయని సంబంధిత ఆర్టీసీ ప్రాంగణాలలో పరిశుభ్రత, ప్రయాణికులకు సరిపడా మరుగుదొడ్లు, బస్సులు సరైన సమయానికి బయలుదేరుతున్నాయా ? అదేవిధంగా గమ్యానికి సరైన సమయానికి చేరుకుంటున్నాయా ? అన్న విషయాలపై ప్రభుత్వం ఆరా తీస్తుందని ఈ మేరకు సంబంధిత డిపో మేనేజర్లు, ఆర్టీసీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాట్లు చేయాలన్నారు. నంద్యాల జిల్లా కేంద్రం నుండి ప్రతిరోజు 19వేల మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారని బస్టాండ్లో సరిపడా టాయిలెట్స్, త్రాగునీటి వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఆర్ఎం ను కలెక్టర్ ఆదేశించారు.అలాగే ఇంటింటి చెత్త సేకరణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపిడిఓలు, ఈఓఆర్డీలు, మున్సిపల్ కమీషనర్లు, డిపిఓలను కలెక్టర్ ఆదేశించారు. అలాగే దీపం పథకం క్రింద ఇంటింటికి చేరవే గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం నిర్దేశించిన ధరకే ఇస్తున్నారా లేక ? డెలివరీ బాయ్స్ అధికంగా వసూలు వస్తువులు చేస్తున్నారా ? తదితర అంశాలపై పర్యవేక్షించాలని పౌరసరఫరాల అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

# నేను శ్రీ హనుమాన్ భక్తురాలును

## -భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాన్ని కాపాడుకుందాం.

### -యుద్ధ ధర్మాన్ని పాటించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 22:**
తాను శ్రీ హనుమాన్ భక్తురాలునని, భారత దేశ సంస్కృతి, సాంప్రదాయం కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడుపై ఉందని, ఇటీవల భారత సైన్యం తీవ్రవాదులపై చేసిన యుద్ధం న్యాయ బద్దంగా ఉందని, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ యుద్ధధర్మాన్ని పాటించారని, పాకిస్తాన్ ప్రజలకు హాని తలపెట్టకుండా, మన పై దాడిచేసి అమాయక పర్యాటకులను చంపిన ఉగ్రవాదులుల శిబిరాలు, ఉగ్రవాదులను మాత్రమే భారత సైన్యం హతమార్చిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

గురువారం నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి వివేకానంద సర్కిల్ వరకు విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ల ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శ్రీ హనుమాన్ శోభా యాత్ర వేలాది మంది హిందూవులతో వేడుకగా సాగింది. శ్రీ హనుమాన్ శోభయాత్రతో నంద్యాల నాగులకుంట రోడ్డు కాషాయ మయం అయింది.

టెక్కె మార్కెట్ యార్డు ఆవరణలో శ్రీ హనుమంతుడి విగ్రహానికి విశేష పూజలు చేసి యాత్ర ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు.

ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ తాను శ్రీ ఆంజనేయ స్వామి భక్తురాలునని, నేను ప్రజా ప్రతినిధి అయినా నా ధర్మాన్ని నేను పాటిస్థానన్నారు. పుణ్య భూమి నాదేశం అని, భారతీయుడుగా పుట్టడం ఎన్నో జన్మల పుణ్య ఫలం అని, శ్రీరామచంద్రమూర్తి ఆదేశాలతో శ్రీ వీరాంజనేయుడు శ్రీ లంకలోకీ లంకా దహనం చేశారని విన్నాం, ఇప్పుడు కళ్ళారా చూస్తున్నాం, కారణజన్ముడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. భారతీయులు ఏనాడు యుద్ధం కోరుకోరని, ప్రపంచశాంతినే కోరుకుంటారన్నారు. మన మహిళల సింధూరం తుడిచిన ఉగ్రవాదులకు మన మహిళా సైనికుల ద్వారానే తగిన బుద్ధి చెప్పడం జరిగిందని, అది భారతీయుల సత్తా, యుద్ధ ధర్మం అని ఆమె వివరించారు. నంద్యాల జిల్లా ప్రజల పై శ్రీ వీరాంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని, సకల దేవతలు మా జిల్లా ప్రజల ను చల్లగా ఉండేలా



దీవించాలని ప్రార్ధన చేస్తున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ ఉత్తర భారత అధ్యక్షులు ధనికెళ్ళ సత్య రవి, దక్షిణ భారత వి హెచ్ పి అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, వై ఎన్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, సీనియర్ న్యాయవాదులు వెదుర్ల రామచంద్ర రావు, తాతిరెడ్డి తులసి రెడ్డి, స్వామి శివ యోగేంద్ర సరస్వతి, శ్యాం సుందర్ లాల్, శ్రీనివాస్, మారుతీ కుమార్, తదితర హిందూ సంస్థల ప్రతినిధులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు సవాల్‌గా పర్యావరణ విధ్వంసం

**కర్బన ఉద్గారాలతో దెబ్బతింటున్న ప్రకృతి - పరిస్థితి ఇలాగే సాగితే మనావ జాతికి ముప్ప**

**న్యూఢిల్లీ,, మే 22ఆంధ్ర ప్రగతి:**
వాతావరణంలో సంభవిస్తున్న మార్పుల వల్ల భూమ్మీద నివసిస్తున్న కోట్లాది జీవుల మనుగడ ప్రశ్నార్థకమవుతోంది. పెరుగుతున్న కాలుష్యం, జనాభా పెరుగుదల, రెట్టింపవుతున్న భూతాపం, సహజ వనరుల క్షీణత, వేగంగా విస్తరిస్తున్న ఎడారీకరణ, విచ్ఛిన్నమవుతున్న ఓజోన్ పొర వంటి పర్యావరణ విపత్తుల వల్ల కోట్లాది జీవులు తమ మనుగడను కోల్పోయే దుస్థితిని ఎదుర్కొంటున్నాయి. 1972లో స్టాక్‌హోంలో జరిగిన అంతర్జాతీయ పర్యావరణ సదస్సు 'వాతావరణంలో సంభవిస్తున్న మార్పుల వల్ల భూమ్మీద నివసిస్తున్న కోట్లాది జీవుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని, ఆందోళన వ్యక్తం చేసింది. పారిశ్రామిక యుగం ప్రారంభమైన అనంతరం వాతావరణంలోకి విడుదలవుతున్న కర్బన ఉద్గారాల వల్ల భూతాపం పెరుగటం వల్ల విలువైన జీవవైవిధ్యం ధ్వంసమైపోతుందని తెలిపింది. ఈ విధ్వంసాన్ని అరికట్టకపోతే రానున్న రోజుల్లో మానవాళి కూడా అనేక విపరిణామాను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆ సదస్సు హెచ్చరించింది. ఐక్యరాజ్యసమితి ఒత్తిడి మేరకు 1997లో జపాన్‌లోని క్యోటోలో జరిగిన వాతావరణ సదస్సులో జీవరాశి మనుగడకు ప్రమాదంగా మారిన భూతాపానికి కారణమైన కర్బన్ ఉద్గారాలను కట్టడి చేయాలని, తద్వారా 1990 నాటి ఉష్ణోగ్రతల కన్నా 2 శాతం మించకుండా అన్ని ప్రపంచ దేశాలు చర్యలు తీసుకోవాలని తీర్మానించింది. ప్రపంచవ్యాప్తంగా ఏటా పెరుగుతున్న భూఉష్ణోగ్రతల వల్ల కోట్లాది జీవుల మనుగడ ప్రమాదంలో పడింది. పెరుగుతున్న భూతాపం వల్ల ప్రతి సంవత్సరం 27వేలకు పైగా జీవజాతులు అంతరించిపోతున్నాయి. ఇదే పరిస్థితులు ఇలాగే కొనసాగితే రానున్న 30 సంవత్సరాలలో 20 శాతం జీవజాతులు పూర్తిగా అంతరించిపోతాయని జీవవైవిధ్య పితామహుడుగా పేరుగాంచిన ప్రఖ్యాత జీవశాస్త్రవేత్త, ఎడ్వర్డ్.ఒ.విల్సన్ హెచ్చరించారు. అధికమవుతున్న భూతాపం ప్రభావం వల్ల ప్రపంచ వ్యాప్తంగా 24 శాతం క్షీరద జాతులు, 12 శాతం పక్షిజాతులు అంతరిచిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. ఇప్పటికే 75 శాతం జన్యుపంటలు అంతరించిపోయాయి. రానున్న 20 సంవత్సరాలలో భూమ్మీద నివసిస్తున్న 620 రకాల వానర జాతులలో 120పైగా వానర జాతులు అంతరించిపోతాయంటున్న జీవశాస్త్రవేత్తలు, ఇప్పటికే ఈ పక్రియ ప్రారంభమయ్యిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉష్ణోగ్రతలతోపాటు వేగంగా



తరిగిపోతున్న అటవీ వనరులు కూడా జీవరాశి మనుగడపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. భూమండలం మీద 90 శాతం జీవవైవిధ్యానికి ఆవాసాలుగా అలరారుతున్న సమశీతోష్ణ మండలాలలోని సతత హరితారణ్యాలు పెద్దయెత్తున నరికివేతకు గురికావటం వల్ల ఏటా 27 వేల జీవజాతులు తమ ఉనికిని కోల్పోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. ఈ అడవులు ఏటా 2 బిలియన్ టన్నుల కర్బన్ డై యాక్సైడ్‌ను శోషించుకుని భూతాపాన్ని తగ్గించడంలో తమ వంతు పాత్రను పోషిస్తున్నాయి. గడిచిన ఒక్క దశాబ్దంలోనే సుమారు 12 లక్షల హెక్టార్ల అడవులు నరికివేతకు గురయ్యాయని అంచనా. ఇప్పటికే సృష్టిలోనే అత్యంత అరుదైన జీవజాతులకు రక్షణ కేంద్రాలైన పగడపు దిబ్బలు 75 శాతం పైగా ధ్వంసమైపోయాయి. ఉష్ణోగ్రతలు ఇదే స్థాయిలో పెరుగుతూపోతే అతి తక్కువ కాలంలోనే పగడపు దీవులు భూమ్మీద నుండి శాశ్వతంగా అదృశ్యమైపోయే అవకాశముంది. ప్రపంచ జీవవైవిధ్యంలో 8? వాటాను కలిగిన భారతదేశం అత్యంత జీవవైవిధ్యం కలిగిన దేశాల జాబితాలో 7వ స్థానంలో ఉంది. ప్రపంచంలోనే అరుదైన జీవవైవిధ్యాన్ని కలిగిన ఆస్ట్రేలియా మొదటిస్థానంలో ఉంటే, బ్రెజిల్ రెండవ స్థానంలో ఉంది. ప్రపంచ దేశాలు అవలంబిస్తున్న పర్యావరణ వ్యతిరేక విధానాల వల్ల భూమ్మీద సమస్త జీవరాశుల మనుగడ సంక్షోభంలో చిక్కుకుంది. పరిమితమైన వనరులను వినియోగించుకుని, అపరిమితమైన ఆర్థికవృద్ధిని సాధించే దిశగా పారిశ్రామిన దేశాల ఆలోచన చేయాల్సిన సమయమిది. అప్పుడు మాత్రమే సహజవనరులపై ఒత్తిడి తగ్గి తిరిగి అవి పునర్జీవించే అవకాశముంటుంది. పెద్దయెత్తున కోల్పోయిన జీవావరణాన్ని తిరిగి పునరుద్ధరించగలిగితేనే కోల్పోయిన జీవవైవిధ్యాన్ని కూడా తిరిగి రక్షించుకోగలుగుతాం. దురదృష్టకరమైన అంశమేమిటంటే, ఇంతటి పర్యావరణ సంక్షోభంలో కూడా పారిశ్రామిక దేశాలు తమ వైఖరికి మార్చుకోకపోగా, మరింత అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణం ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి వల్ల కలుగుతున్న అనర్థాలు కళ్ల ముందు కనబడుతున్న ఈ దశలో వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించి పర్యావరణ రక్షణకు సిద్ధం కాకపోతే కోట్లాది జీవులకు అమ్మగా భావించే భూమాత మరుభూమిగా మారిపోతుందనటంలో ఎటువంటి సందేహం లేదు. అదే జరిగితే మనిషి తన మరణ శాసనం తాను రాసుకున్నట్టే. గోవు ద్వారా అనేక పర్యావరణ సేవలు, ఆరోగ్య ప్రయోజనాలు పొందటమేకాక గ్రామీణ ప్రజల ఆర్థికవృద్ధికి కూడా ఆవు ఎంతో తోడ్పడుతోంది. ఆవు పేడను ముఖ్యంగా పొడి రూపంలో చల్లితే ఖర్జూర పంట దిగుబడిని గణనీయంగా పెంచుతుందని పరిశోధనల ద్వారా తెలియవచ్చింది. అందుకనే గల్ఫ్ దేశాలు.. సౌదీ అరేబియాతోపాటు, కువైట్, యూఏఈ మొదలైన దేశాలు భారతీయ ఆవు పేడను ప్రధానంగా దిగుమతి చేసుకుంటున్నాయి. ఉదాహరణకు 2023?-24 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం దాదాపు రూ. 400 కోట్ల విలువైన ఆవు పేడ, సంబంధిత ఉత్పత్తులను ఎగుమతి చేసింది. రూ.125 కోట్ల విలువైన ఆవుపేడ, రూ.173.57 కోట్ల విలువైన ఎరువులను, రూ.88.02 కోట్ల విలువైన కంపోస్ట్ ఎరువులను భారత్? ఎగుమతి చేసింది. ఈ ఎగుమతుల పెరుగుదల భారతదేశ వ్యవసాయ ఎగుమతులను బలోపేతం చేయడమే కాకుండా కొత్త ఆదాయ మార్గాలను సృష్టిస్తున్నాయి. సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేస్తున్నాయి.

# ఎపికి కుంకీ ఏనుగుల రాక పవన్ కళ్యాణ్‌కు లోకేశ్ అభినందనలు



**అమరావతి,, మే 22ఆంధ్ర ప్రగతి:**
కర్ణాటక నుంచి ఏపీకి కుంకీ ఏనుగులు రప్పించిన నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన పోస్టు చేశారు. 'ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రైతు సోదరుల కష్టాలకు చెక్ పెట్టేందుకు కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను రప్పించిన డిప్యూటీ సీఎం పవనన్నకు నా శుభాభినందనలు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఏనుగుల విధ్వంసంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని పలమనేరు ప్రాంత రైతన్నలు నా దృష్టికి తెచ్చారు. అన్నదాతల ఇక్కట్లను తొలగించేందుకు పవనన్న ప్రత్యేకంగా చొరవ చూపి కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించారు. ఏపీ అవసరాలకు మరిన్ని కుంకీ ఏనుగులు ఇస్తామని హామీ ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి కూడా నా కృతజ్ఞతలని లోకేశ్ పేర్కొన్నారు.

------------

# వైసీపీ నేత భూమా కిషోర్ రెడ్డిపై కేసు

## టిడిపి నేత ఫిర్యాదుతో పోలీసులు చర్యలు

**నంద్యాల,, మే 22ఆంధ్ర ప్రగతి::** వైసీపీ నేత భూమా కిషోర్ రెడ్డిపై ఆళ్లగడ్డలో కేసు నమోదు అయింది. ఎర్రగుంట్లకు చెందిన నాగ ప్రసాద్ ఫిర్యాదు నేపథ్యంలో భూమా కిషోర్ రెడ్డిపై ఆళ్లగడ్డ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కేసు నమోదు చేశారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాంసం దుకాణాల నుంచి కేజీ చికెన్‌పై రూ.25 అదనంగా వసూలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలపై ఇప్పటికే టీడీపీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఖండించారు. అంతేకాదు మీడియా ముందుకు వచ్చి ఆమె వివరణ సైతం ఇచ్చారు. కానీ వైసీపీ మాత్రం ఈ ఆరోపణలను కొనసాగిస్తుంది.దీంతో టీడీపీ, వైసీపీ గ్రూప్‌ల మధ్య స్థానికంగా ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. దాంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకుంటుంది. అలాంటి పరిస్థితుల్లో ప్రజలను తప్పుదోవ పట్టించడం ద్వారా ఉద్రిక్త పరిస్థితులకు వైసీపీ వర్గీయులు కారణమవుతున్నారంటూ నాగ ప్రసాద్.. పోలీసుకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక వైసీపీ నేత భూమా కిషోర్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే అతడి అనుచరులు అంబటి మహేశ్వర్ రెడ్డి ,శివ శంకర్ రెడ్డి, మల్లికార్జున్, రుద్ర శివ నాగిరెడ్డి, ప్రతాపరెడ్డి ,అంబటి చంద్రశేఖర్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

---------

# పాక్ నిఘా కార్యకర్తలతో సంభాషణ ఉగ్రవాదులతో లింక్ మాత్రం లేదు

## యూట్యూబర్ జ్యోతి కేసులో పోలీసుల విశ్లేషణ



**న్యూఢిల్లీ,, మే 22ఆంధ్ర ప్రగతి::** యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు ఉపశమనం లభిస్తోంది. పాకిస్తాన్ నిఘా కార్యకర్తలతో జ్యోతి సంప్రదింపులు జరిపిందని, అయితే, ఉగ్రవాదంతో ఆమెకు ఎటువంటి సంబంధాలు లేవని పోలీసులు తేల్చారు. జ్యోతి మల్హోత్రా పాకిస్తాన్ నిఘా కార్యకర్తలతో తెలిసి సంభాషించినప్పటికీ, ఆమెకు ఉగ్రవాద కార్యకలాపాలు లేదా గ్రూపులతో సంబంధం ఉందని ఎటువంటి ఆధారాలు లేవని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, సాయుధ దళాల గురించి లేదా వారి ప్రణాళికల గురించి మల్హోత్రాకు ఎటువంటి అవగాహన లేదని హిసార్ పోలీసు సూపరింటెండెంట్ తెలిపారు. ఆమె కాంటాక్ట్‌లలో కొందరు పాకిస్తానీ నిఘా కార్యకర్తలని తెలిసినప్పటికీ, ఆమె వారితో టచ్‌లో ఉందని ఆయన అన్నారు.'ఇప్పటివరకు, ఆమె ఏదైనా ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొన్నట్లు లేదా ఏదైనా ఉగ్రవాద సంస్థతో ఆమె అనుబంధానికి సంబంధించిన ఆధారాలు మాకు దొరకలేదు. ఆమె ఏదైనా ఖఎక్షలను వివాహం చేసుకోవాలనుకుంటున్నట్లు లేదా మతం మార్చుకోవాలనుకుంటున్నట్లు చిత్రీకరించే ఏ పత్రాన్ని మేము కనుగొనలేదు' అని ఎస్పీ చెప్పారు. మల్హోత్రాకి చెందిన మూడు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు, వీటితోపాటు, మే 18న అరెస్టయిన వీసా ఏజెంట్ హర్కిరత్ సింగ్‌కు చెందిన రెండు మొబైల్ ఫోన్‌లను విశ్లేషణ కోసం ల్యాబ్స్‌కు పంపినట్లు ఎస్పీ వెల్లడించారు. 'జ్యోతి మల్హోత్రా ఐదురోజుల రిమాండ్‌లో ఆమెను కొన్ని కేంద్ర సంస్థలు విచారించాయి, కానీ ఆమె కస్టడీని మరే ఇతర ఏజెన్సీకి ఇవ్వలేదు. పబ్లిక్ డొమైన్‌లో వస్తున్నట్టు ఆమె 'డైరీ'లోని పేజీలు మా దగ్గర లేవు. తమ దగ్గర ఎటువంటి డైరీ లేదు,' అని ఎస్పీ స్పష్టం చేశారు. ఇలా ఉండగా, 33 ఏళ్ల ట్రావెల్ బ్లాగర్ అయిన జ్యోతి మల్హోత్రాను మే 16న పాకిస్తాన్ కార్యకర్తలతో సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నారనే ఆరోపణలతో అరెస్టు చేశారు. ఆమెపై అధికారిక రహస్యాల చట్టం, 1923లోని సెక్షన్లు 3,5 ఇంకా భారతీయ న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్ 152 కింద కేసు నమోదు చేశారు. రిమాండ్ కాలంలో ఆమెను, జాతీయ దర్యాప్తు సంస్థ ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు ప్రశ్నించారు.

# శ్రీ లక్ష్మి ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్లను దర్శించుకున్న ఎంపీ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 22:**నంద్యాల రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఎమ్ ఎస్ నగర్ శ్రీ లక్ష్మి ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం 15 వ వర్షకోత్సవ ఉత్సవంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొని శ్రీ లక్ష్మి ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్లను దర్శనం చేసుకున్నారు.

గురువారం నంద్యాల ఎం ఎస్ నగర్ లోని వేంకటేశ్వరస్వామి ఆలయ 15 వార్షికోత్సవ పూజల్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఎంపీ శబరి కీ ఆలయ మర్యాద లతో స్వాగతం పలికి విశేష పూజలు చేయించి ఆలయ మర్యాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ ప్రసాద్ రాజు, బీజేపీ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎమ్.గంగాధర్, ఆర్ డి ఆర్ డి జిల్లా అధ్యక్షులు ఎన్.పి.నవీన్ గౌడ్, మండలం అధ్యక్షులు సతీష్, నంద్యాల పట్టణ అధ్యక్షులు కళ్యాణ్, ఎం ఎస్ నగర్ ప్రజలు పాల్గొన్నారు.

# సిఎం ఓఎస్డీ పేరుతో బెదిరింపులు

## మాజీ రంజీ క్రికెటర్ నాగరాజు అరెస్ట్

హైదరాబాద్,, **మే 22ఆంధ్ర ప్రగతి:**సీఎం రేవంత్‌రెడ్డి ఓఎస్డీ పేరుతో బెదిరింపులకు పాల్పడుతోన్న ఆంధ్రా మాజీ రంజీ క్రికెటర్ బుడుమూరు నాగరాజును హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. శ్రీకాకుళం జిల్లా పొలాకి మండలం యవ్వారిపేటకు చెందిన నాగరాజు ర్యాపిడో, కంట్రీ డిలైట్ ఎండీలకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేసినట్టు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. తాను సీఎం ఓఎస్డీ అని చెప్పుకొంటూ పలు రియల్ ఎస్టేట్ కంపెనీల ఛైర్మన్‌లకు వాట్సాప్ మెసేజ్‌లు పంపాడు. ఓఎస్డీ పేరుతో నాగరాజు ఫేక్ ఈ మెయిల్ క్రియేట్ చేసినట్టు పోలీసులు గుర్తించారు. శ్రీకాకుళంలో నాగరాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. గతంలో కోడెల శివరాంపై తప్పుడు కేసులు పెట్టి.. ఈ మధ్యే వాటిని వెనక్కి తీసుకున్నాడు. 2023లో శ్రీకాకుళంలో 22 కిలోల గంజాయి తరలిస్తుండగా పోలీసులు నాగరాజును అరెస్టు చేశారు.

# కొండగట్టుకు పోటెత్తిన భక్తులు

జగిత్యాల,, **మే 22ఆంధ్ర ప్రగతి:**హనుమాన్ జయంతి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టుకు భక్తులు భారీగా తరలివచ్చారు. అంజన్నను దర్శించుకునేందుకు వర్షంలోనూ కాలినడకన చేరుకున్నారు. ఆంజనేయస్వామి మాలధారులు దీక్షా విరమణ చేపట్టారు. స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. తెల్లవారుజామున కొండగట్టులో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. క్యూలైన్లను కలెక్టర్ పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు.

# పెద్దిరెడ్డికి హైకోర్టులో దక్కని ఊరట




అమరావతి,, **మే 22ఆంధ్ర ప్రగతి:** బుగ్గ మఠం భూముల విషయంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి హైకోర్టులో ఊరట దక్కలేదు. దేవాదాయ శాఖ ఇచ్చిన నోటీసులపై ఏమైన అభ్యంతరాలు ఉంటే ఆ శాఖకు చెందిన అపిలేట్ ట్రిబ్యునల్‌కు వెళ్లాలని హైకోర్టు సూచించింది. కాగా, తిరుపతికి సమీపంలోని ఎంఆర్ పల్లిలో ఉన్న బుగ్గ మఠంకు చెందిన 3.88 ఎకరాల ప్రభుత్వ భూమిని వైసీపీ కీలక నేత పెద్దిరెడ్డి కబ్జా చేసినట్లు అధికారులు గుర్తించారు. అయితే, ఆ భూములను ఖాళీ చేయాలని పెద్దిరెడ్డికి దేవాదాయ శాఖ నోటీసులు ఇచ్చింది. అయితే, బుగ్గ మఠం భూముల విషయంలో దేవాదాయ శాఖ జోక్యం చేసుకోకుండా స్టే ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పెద్ది రెడ్డి పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ పై విచారణ నిర్వహించిన హైకోర్టు.. దేవాదాయ శాఖ ఇచ్చిన నోటీసులపై అభ్యంతరాలు ఉంటే ఆ శాఖకు సంబంధించిన ట్రిబ్యునల్‌కు వెళ్లాలని సూచించింది.

# గత ప్రభుత్వ అప్పులతో రాష్ట్రం దివాళ

## డిఆర్సి మీటింగ్‌లో మంత్రి నారాయణ

కాకినాడ,, **మే 22ఆంధ్ర ప్రగతి:** జిల్లా డీఆర్సీ మీటింగ్‌లో మంత్రి నారాయణ మాట్లాడుతూ 'గత ముఖ్యమంత్రికి ఆర్థిక వ్యవస్థను ఎలా నడపాలో తెలియక రాష్టాన్నిఅతలా కుతలం చేశాడు. గత ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పు చేసి వెళ్లిపోయింది. ఆ అప్పుల మనమే తీర్చాలి, తీర్చకపోతే ఊరుకోరు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా జూన్ నుంచి తల్లికి వందనం, ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తాం. ఒక మున్సిపల్ శాఖలోనే 3000 కోట్లు అప్పులు ఉన్నాయి. డ్యామా, మత్సశాఖ ఇబ్బందులు గురించి శాసనసభ్యులు చర్చించారు. దాదాపు 75 శాతం పనులు పూర్తయ్యాయి, మరో 25 శాతం పెండింగ్ ఉన్నాయి. ప్రతి నెల శాసనసభ్యులు అధికారులతో సమావేశం నిర్వహిస్తాను' అని తెలిపారు.

--------------------

# ఒంగోలు ట్రిపుల్ ఐటి క్యాంపస్ రద్దు అవాస్తవం

## అసత్య ప్రచారాలు నమ్మొద్దన్న మంత్రి డోలా



ఒంగోలు,, **మే 22ఆంధ్ర ప్రగతి::** ఒంగోలులో ట్రిపుల్ ఐటి క్యాంపస్ రద్దు అవుతుందన్న కొన్ని పత్రికల కథనాలు అవాస్తవమని, విద్యార్థులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఒంగోలులోని ట్రిపుల్ ఐటి క్యాంపస్ రద్దు అవుతుందంటూ కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలపై ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో ట్రిబుల్ ఐటి క్యాంపస్ అధికారులతో ఆయన గురువారం సమీక్ష నిర్వహించారు. దీనికి సంబంధించిన విషయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఒంగోలులో ట్రిపుల్ ఐటి క్యాంపస్‌ను రావ్ అండ్ నాయుడు ఇంజనీరింగ్ కాలేజ్, ఎస్ఎస్ఎన్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు రావ్ అండ్ నాయుడు కాలేజీ యాజమాన్యం లీజుకు నిరాకరిస్తోందని, అందువల్ల రావ్ అండ్ నాయుడు కళాశాలలో మొదటి సంవత్సరం విద్యనభ్యసించే ఇంజనీరింగ్ విద్యార్థులను మాత్రమే ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి క్యాంపస్‌కు మార్చడం జరుగుతుందని తెలిపారు. ఎస్ఎస్ఎన్ కాలేజీలో ఇంజనీరింగ్ విద్యనభ్యసించే సెకండ్ ఇయర్ నుంచి ÷నైల్ ఇయర్ విద్యార్థులు యథావిధిగా ఇక్కడే కొనసాగుతారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. గత ప్రభుత్వం ట్రిపుల్ ఐటి క్యాంపస్‌కు భవనాలు నిర్మించకపోవడం వల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. కొత్త క్యాంపస్ భవనాలు నిర్మించే వరకు ఈ సర్దుబాటు కొనసాగుతుందని తెలిపారు.

# జిల్లాలో యోగాంధ్ర క్యాంపెయిన్ విజయవంతంగా నిర్వహించాలి

## ప్రతి రోజు యోగా కు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మే 22ఆంధ్ర ప్రగతి:** జూన్ 21 వ తేది వరకు జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ నుండి యోగాంధ్ర క్యాంపెయిన్ అంశం పై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 22 నుండి జూన్ 21 వ తేది వరకు యోగాంధ్ర కార్యక్రమం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేలా ప్రతి రోజు యోగా కి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం జూన్ 22 వరకు ప్రతి రోజు ఒక జిల్లాలో ఒక థీమ్ తో స్టేట్ ఈవెంట్ యోగా సెషన్ ను నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు.. అందులో భాగంగా జూన్ 17 వ తేదీన కర్నూలు జిల్లాలో 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.అదే విధంగా జూన్ 8వ తేదీన కర్నూలు, ఆదోని, పత్తికొండ డివిజన్ లలోని 3 ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లతో యోగా కార్యక్రమాలను




నిర్వహించాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు..జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ప్రతి కేటగిరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను ఇవ్వడం జరుగుతుందన్నారు.యోగాకి సంబంధించిన రిజిస్ట్రేషన్లు ముమ్మరంగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అన్నారు..స్వయం సహాయక సంఘాలు , విద్యార్థులు, ఉద్యోగులు, యువకులు, రైతులు అందరూ రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలన్నారు.. రిజిస్ట్రేషన్ అయిన వారందరూ జూన్ 21 వ తేదీన యోగాలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.ట్రైనింగ్ లో భాగంగా ప్రతి గ్రామానికి ఒక ట్రైనర్ ఉండాలన్నారు. 500 వరకు గ్రామాలు ఉన్నాయని 500 మంది ట్రైనర్ లను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మే 24, 25 తేదీలలో మాస్టర్ ట్రైనర్లకి జిల్లాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.. మే 27 నుండి 31 వరకు మండల స్థాయిలో ట్రైనర్లకు శిక్షణ మే జరుగుతుందన్నారు.. గ్రామ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు జూన్ 3 వ తేది నుండి 18 వ తేది 3 ఫేజ్ లలో జరుగుతాయన్నారు.. శిక్షణ కార్యక్రమాలను డిఈవో, డిఎస్డివోలు నిర్వహిస్తారన్నారు%ొ% మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను ఎంపిడిఓ, మండల టీం లు నిర్వహిస్తారన్నారు%ొ% గ్రామ స్థాయిలో విలేజ్ టీం లు నిర్వహిస్తారన్నారు.. జూన్ 21వ తేది జాతీయ యోగ దినోత్సవం లో ప్రజలు ఎక్కువ మంది పాల్గొనే అవకాశం ఉన్నందున అందుకు అనువైన వేదికను గుర్తించాలన్నారు.కర్నూలు నగరం లో ప్రతి రోజూ యోగా నిర్వహించేందుకు ఒక రోడ్డు ను గుర్తించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ నెల రోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్ ను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్సో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీవో సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్, అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే

## ఆధునీకరణ మనలను మంచి వైపు నడిపించాలి -బయోడైవర్సిటీ పుస్తకావిష్కరణలో పవన్ కళ్యాణ్

విజయవాడ,మే22: ప్రకృతిని సంరక్షించడం, కాపాడుకోవడం అందరి బాధ్యత అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అందరికీ ప్రకృతి నుంచీ తీసుకోవడమే కానీ ప్రకృతికి ఇవ్వడం అలవాటు లేకుండా పోయిందన్నారు. కానీ ప్రకృతిని పరిరక్షించుకుంటేనే మనం ఉంటామని అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం 2025 వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటప్పకొండ పుణ్యక్షేత్రం బయోడైవర్సిటీ పుస్తకాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పుస్తక రచయిత డా. ఓ అ నాయక్. ఆవిష్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. తన 8 ఎకరాల పొలంలో దున్నడం మానేసి, అక్కడ సహజంగా పెరిగే మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. మన ఇంట్లో మనం ఏం చేయగలం అనేది ఆలోచించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక చట్టం పెడితే ఎంత బలంగా పని చేస్తుందో చూడాలన్నారు. ఒక చిన్న మొక్కను నాటడం గొప్ప పని అయితే వనజీవి రామయ్య తన జీవితంతో ఏకంగా లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. సహజంగా ఏర్పడిన మడ అడవులు సముద్రం దగ్గర ఉంటూ మనలని రక్షిస్తాయన్నారు.అయితే, ఇటీవల మడ అడవులను కూడా నాశనం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తాను చిన్నపుడు స్కూలులో చూసిన చెట్టును కొట్టేసిన ఘటన తనకు మొక్కలు పెంచే ఆలోచన తెచ్చిందని పవన్ కళ్యాణ్ అన్నారు. చదువుకున్న మన విజ్ఞానం అహంకారాన్ని ఇచ్చిందని, ప్రకృతి పట్ల నిర్లక్ష్యం పెంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవ వైవిధ్యం పెంచడం మనందరి బాధ్యత



అని.. ఒక పార్టీనో, ఒక వ్యక్తినో మనం నిందించలేమని పేర్కొన్నారు. మన అవసరాలకు ముందుగానే పది చెట్లు నాటి ఉంచాలన్నారు.మన పూర్వీకులు చెట్లను, నదులను పూజించేవాళ్ళని గుర్తుచేశారు. సనాతనధర్మం ఒక మతోన్మాదం కాదని అన్నారు. జంతుజాలం మన అన్నదమ్ములని, మనం మన రూట్స్ తెలుసుకోవాలని ప్రవర్తించాలని అన్నారు. చిన్న మార్పు చాలా పెద్ద మార్పులకు దారి తీస్తుందని, ప్రకృతిపై మనిషి చేసే యుద్ధం ఎలా ఉందో తెలుసన్నారు. తూర్పు కనుమలలో శేషాచలం, నల్లమల, పాపికొండలు మనకు ఇంకా ఉన్నాయని, అయితే, నియంత్రణ లేకుండా అడవులను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతీ జిల్లాలో ఒక బయో డైవర్సిటీ పార్క్ ని ఏర్పాటు చేస్తామన్నారు. పర్యావరణ విద్యా కేంద్రాలుగా బయోడైవర్సిటీ పార్క్ ఉంటుందని తెలిపారు. ప్రతీ గ్రామంలోనూ ఒక ప్లలెవనం ఉండాలని, వందల ఎకరాలు ఇచ్చేస్తున్నాం కానీ బయోడైవర్సిటీకి కేటాయించడం లేదని వ్యాఖ్యానించారు. మంగళగిరి చూస్తే చాలా బాగుంటుందని, నర్సరీలు పెంచేటప్పుడు అటవీశాఖ మార్గదర్శకాలు పాటించాలని సూచించారు. కడియం నర్సరీలు కోనాకార్పస్ అమ్మకాలు ఆపడం గురించి ఆలోచించాలన్నారు. పక్షులు కూడా ఉండలేని మొక్కలను ఎలా అమ్ముతారని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు.

# జూన్‌లో స్మార్ట్ రేషన్ కార్డులు

## ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి

## మంత్రి నాదెండ్ల వెల్లడి

విజయవాడ,, **మే 22ఆంధ్ర ప్రగతి:** రేషన్‌కార్డు కోసం కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. దరఖాస్తు స్వీకరించిన 21 రోజుల్లో దాన్ని పరిష్కరిస్తామని తెలిపారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా మే 7 నుంచి రైస్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేపట్టామని.. ఇ-కెవైసీ తప్పనిసరి అని కేంద్రం స్పష్టం చేసినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి కార్డును ఇకెవైసి చేశామని.. దేశంలో 95 శాతం ఈకెవైసీ పూర్తి చేసుకున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని వెల్లడించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 4,24,59,028 మందికి ఈకెవైసీ పూర్తి అయ్యిందని.. 22,59,498 మంది కి మాత్రమే ఈకేవైసీ పూర్తికాలేదని తెలిపారు. సర్వర్ ఆపేసిన తర్వాత అనేక మంది అప్లికేషన్లు ఇస్తున్నారని.. ఇప్పటి వరకు ఐదు లక్షల అప్లికేషన్లు మాత్రమే తమకు వచ్చినట్లు చెప్పారు. అరవై వేల మంది కొత్త రైస్ కార్డులు కావాలని దరఖాస్తు చేశారని.. కుటుంబ విభజన కోసం 44వేల మంది దరఖాస్తు చేశారని చెప్పారు. ఛేంజ్ ఆఫ్ అడ్రెస్ కోసం 12,500 మంది దరఖాస్తులు పెట్టున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామ, వార్డు సచివాలయానికి రైస్ కార్డుల డేటాను అనుసంధానం చేశామని వెల్లడించారు. సాంకేతిక పరమైన లోపాలతో వల్ల ఇబ్బంది కలిగినందుకు ప్రజలను క్షమాపణ కోరారు.



ప్రజలకు వెసులుబాటు కల్పించేలా చర్యలు తీసుకోవాలని వీడియో కాన్ఫరెన్స్ పెట్టి మరీ అధికారులను ఆదేశించినట్లు వివరించారు. ఇది నిరంతరంగా జరిగే పక్రియ.. ప్రజలు తొందరపడకండన్నారు. కార్డుదారుల సమాచారం డేటా బేస్ లో పెట్టి.. ప్రజలకు స్మార్ట్ రైస్ కార్డులు అందిస్తామని చెప్పారు. రేషన్ తీసుకున్నప్పుడే మీకు అప్ గ్రేడ్ అయిపోతుందని.. ప్రజలు ఎక్కడకీ వెళ్లకూడదని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మ్యారెజ్ సర్టిఫికేట్ అవసరం లేదని.. పెళ్లి సంబంధించి ఫొటో కూడా అక్కర్లేదని చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది.. వాటితో సంబంధం లేకుండా దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని ప్రాంతాలలో ఈ కారణాలతో దరఖాస్తులు వెనక్కి ఇస్తున్నట్లు తెలిసింది.. ఇక అలా చేయకండని చెప్పారు. కార్డులో కొత్తగా పేర్లు ఎక్కించాలన్నా కూడా పరిశీలించి వెంటనే ఎక్కించండని.. ఒక పేరు తొలగించాలంటే.. తప్పకుండా డాక్యుమెంట్ ప్రూఫ్ ఉండాలన్నారు. డిలీషన్ అనేది.. డెత్ కేసులకు మాత్రమే ప్రస్తుతం పరిమితం చేస్తున్నామని.. ఇతర రాష్ట్రాలలో, ఇతర దేశాలలో ఉంటే.. వారికి కూడా డిలీషన్ ఆప్షన్ ఇస్తున్నామని చెప్పారు. మహిళలు, స్త్రీలుతో పాటు, ట్రాన్స్ జండర్స్ కు కూడా అవకాశం కల్పించామని.. కుటుంబ సభ్యుల్లో హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీ మార్పులు కూడా చేస్తున్నామన్నారు. 'క్షేత్రస్థాయిలో మాకు వస్తున్న ఫీడ్ బ్యాక్ ను బట్టి ఎప్పటికప్పుడు ప్రజలకు ఇబ్బంది లేకుండా మార్పులు చేస్తున్నాం. రైస్ కార్డు సరెండర్ చేయాలనుకుంటే.. కుటుంబం మొత్తం కలిపి చేయవచ్చు. కొంతమంది ఆకార్డులో వ్యక్తులను మాత్రమే తొలగించాలని చూస్తున్నారు.. అది ఇప్పుడే సాధ్యం కాదు. వారంరోజుల్లో దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటాం. సర్వర్ సమస్యలతో చాలాసార్లు ఇబ్బందులు పడుతున్నారు. త్వరలోనే దీనిని సరి చేసి.. మెరుగైన సేవలు అందిస్తున్నాం. ఈకెవైసీ, ఆధార్ సీడింగ్ లో మార్పులు, రైస్ కార్డు సరెండర్ చేసుకునే అవకాశాలు వాట్సప్ ద్వారా చేసుకునేలా ఎనెబుల్ చేశాం. కొత్త రైస్ కార్డులు జారీలో ఎక్కడా ఎటువంటి జాప్యం లేదు.. దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లోపే కొత్త కార్డులు అందరికీ ఇస్తున్నాం.' అని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. కొత్త రేషన్‌కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్ అవసరమంటూ జరుగుతున్న ప్రచారంపై ఆయన స్పందించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యారేజ్ సర్టిఫికెట్, పెళ్లికార్డు, పెళ్లి ఫొటో అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది ఎలాంటి పొరపాట్లు చేయొద్దని చెప్పారు. రేషన్‌కార్డుకు ఎవరు దరఖాస్తు చేసినా స్వీకరించాలన్నారు. ఏమైనా సందేహాలుంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని మంత్రి మనోహర్ సూచించారు. 4.24 కోట్ల మందికి జూన్‌లో ఉచితంగా రేషన్‌కార్డులు జారీ చేస్తామన్నారు. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం తమ వద్ద ఉందని.. అందులో ఎక్కడా లోపం లేదన్నారు. ప్రభుత్వం సామాన్యుడికి అందుబాటులో ఉంటూ సాంకేతికతను ఉపయోగించుకుని ముందుకెళ్తోందని చెప్పారు. క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ రైస్‌కార్డు ఇస్తామని తెలిపారు. దీనికోసం క్షేత్రస్థాయిలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయన్నారు.

# రోహిత్ ప్రపోజల్‌కు బీసీసీఐ నో!



టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు అకస్మాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించడం వెనుక సంచలన కారణాలున్నాయని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఎంఎస్ ధోనీ తరహాలో తన వీడ్కోలును ప్లాన్ చేసుకునేందుకు రోహిత్ చేసిన ప్రతిపాదనను బీసీసీఐ తిరస్కరించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే రోహిత్ టెస్ట్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పినట్లు తెలుస్తోంది. 2014లో ఆసీస్ పర్యటనలో ఉన్నప్పుడు ఎంఎస్ ధోనీ సిరీస్ మధ్యలోనే టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అదే తరహాలో, త్వరలో ప్రారంభం కానున్న ఇంగ్లాండ్ పర్యటనలో కొన్ని టెస్టు మ్యాచ్‌లకు నాయకత్వం వహించి, ఆ తర్వాత సిరీస్ మధ్యలో టెస్టుల నుంచి వైదొలగాలని రోహిత్ భావించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రోహిత్ బీసీసీఐ సెలక్టర్ల ముందు ఒక ప్రతిపాదన ఉంచినట్లు నివేదికలు పేర్కొన్నాయి. అయితే, హిట్‌మ్యాన్ చేసిన ఈ ప్రతిపాదనకు బీసీసీఐ సుముఖత వ్యక్తం చేయలేదని తెలిపాయి. కీలకమైన ఇంగ్లాండ్ సిరీస్‌లో జట్టు నాయకత్వంలో స్థిరత్వం ఉండాలని, సిరీస్ మధ్యలో కెప్టెన్ మారడం జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపుతుందని సెలక్టర్లు భావించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రోహిత్ ప్రపోజల్‌ను సున్నితంగా తిరస్కరించారని, ఒకవేళ సిరీస్‌కు అందుబాటులో ఉండాలనుకుంటే ఆటగాడిగా కొనసాగవచ్చునని చెప్పారట. అలాగే కెప్టెన్‌గా మాత్రం పూర్తి సిరీస్‌కు ఒక్కరే ఉండాలనే అభిప్రాయాన్ని వెలిబుచ్చినట్లు సమాచారం. దీంతో ఇంగ్లాండ్‌తో సిరీస్‌కు ముందే రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించినట్లు కథనాలు వెలువడుతున్నాయి. మరోవైపు, రోహిత్ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన కొద్ది రోజులకే విరాట్ కోహ్లీ కూడా ఆ ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పాడు. దీంతో భారత జట్టులో తీవ్ర నాయకత్వ లేమి ఏర్పడింది. ఈ క్రమంలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ తదుపరి టెస్టు కెప్టెన్ ఎంపిక కోసం కసరత్తు చేస్తోంది. హిట్ మ్యాన్ స్థానంలో తదుపరి టెస్ట్ కెప్టెన్‌ను ఎంపిక చేసే క్రమంలో ఇప్పటికే గిల్, రిషబ్ పంత్ ఇద్దరితోనూ బీసీసీఐ సెలక్షన్ కమిటీ అనధికారిక చర్చలు నిర్వహించినట్లు సమాచారం. బుమ్రా, గిల్ కెప్టెన్సీ రేసులో ముందంజలో ఉన్నారని కథనాలు వస్తున్నాయి. గిల్‌కు కెప్టెన్సీ ఇవ్వడం గురించి బీసీసీఐలోని ఒక సెలక్టర్ అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. వైస్ కెప్టెన్‌గా అయితే బాగా సరిపోతాడని ఆ సెలెక్టర్ అన్నట్లు టాక్. అయితే భారత్ తదుపరి టెస్టు కెప్టెన్ ఎవరనేదానిపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ ఇటీవలే కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇంగ్లాండ్‌తో జరిగే టెస్ట్ పర్యటనలో భారత జట్టుకు గిల్ నాయకత్వం వహించగలడని అభిప్రాయపడ్డాడు. రిషబ్ పంత్ వైస్ కెప్టెన్‌గా ఉండే అవకాశం ఉందన్నాడు. 'భవిష్యత్ కెప్టెన్లు మన సూపర్ కెప్టెన్ల (ధోని, రోహిత్, కోహ్లీ) స్థాయికి చేరుకోవడానికి రెండేళ్లు పట్టొచ్చు. వారందరూ కెప్టెన్సీకి భిన్నమైన విధానాన్ని తీసుకున్నారు"భారత కెప్టెన్సీకి ప్రధాన పోటీదారులుగా గిల్, పంత్, శ్రేయస్ అయ్యర్‌ను చూసినప్పుడు ధోనీ, రోహిత్, విరాట్ వంటి ఆటగాళ్లను కలిసి చూసినట్లు అనిపిస్తుంది. గిల్ బహుశా ఎక్కువ పోటీతత్వం ఎదుర్కొంటాడు. ఏదైనా నిర్ణయం తీసుకోవాల్సి వచ్చినప్పుడు వెంటనే అంపైర్‌ను అడుగుతాడు. రిషబ్ పంత్ స్టంప్స్ వెనుక నుంచి మ్యాచ్‌లో చాలా ఉత్సాహంగా ఉంటున్నాడు. శ్రేయస్ అయ్యర్ కూడా అద్భుతంగా రాణిస్తున్నాడు' అని సన్నీ వ్యాఖ్యానించాడు.

## ముఖేష్ కుమార్‌కు మ్యాచ్ ఫీజులో
# 10 శాతం జరిమానా



ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ బుధవారం ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును ఓడించి ప్లేఆఫ్స్‌లో తన స్థానాన్నిఖరారు చేసుకుంది. ఓటమితో పాటు ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు ఢిల్లీ ఆటగాడికి భారీ జరిమానా విధించబడింది. ఢిల్లీ ఫాస్ట్ బౌలర్ ముఖేష్ కుమార్‌కు మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా విధించారు. మ్యాచ్ సమయంలో క్రికెట్ పరికరాలు లేదా దుస్తులు, గ్రౌండ్ పరికరాలు, ఫిట్టింగ్‌లను దుర్వినియోగం చేయడానికి సంబంధించిన ఆర్టికల్ 2.2 కింద లెవెల్ 1 ఉల్లంఘనకు ముఖేష్ కుమార్‌కు ఒక డీమెరిట్ పాయింట్ కూడా ఇవ్వబడింది. బుధవారం వాంఖడేలో ముంబై ఇండియన్స్ చేతిలో 59 పరుగుల తేడాతో ఓడిపోయిన ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ విజయంతో ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన 4వ జట్టుగా నిలిచింది. గతంలో గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లు అర్హత సాధించాయి. "ముఖేష్ కుమార్ ఐపీఎల్ ఆర్టికల్ 2.2 లెవెల్ 1 ఉల్లంఘనను అంగీకరించారు."అని ఐపీఎల్ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రవర్తన నియమావళి మొదటి స్థాయి ఉల్లంఘనకు మ్యాచ్ రిఫరీ నిర్ణయం చెల్లుతుంది. బుధవారం ముఖేష్ కుమార్ తన 4 ఓవర్లలో 48 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. ముఖేష్ చివరి ఓవర్లో 3 సిక్సర్లు, రెండు ఫోర్లతో 27 పరుగులు వచ్చాయి. అంతకుముందు ఢిల్లీ ఓటమి తర్వాత ప్రధాన కోచ్ హేమాంగ్ బదానీ మాట్లాడుతూ.. సీజన్ అంతటా ఓపెనర్లను కనుగొనలేకపోవడం జట్టు వైఫల్యానికి ఒక కారణమని అన్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ 13 మ్యాచ్‌ల్లో ఏడు ఓపెనింగ్ జంటలను ప్రయత్నించింది కానీ పెద్దగా విజయం సాధించలేదు. ఇప్పుడు ఆ జట్టు శనివారం తమ చివరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టుతో తలపడనుంది.

# క్వార్టర్స్‌లో శ్రీకాంత్

**కపిల-తనీష జోడీ కూడా -మలేసియా మాస్టర్స్**



కౌలాలంపూర్: మలేసియా మాస్టర్స్‌లో భారత షట్లర్ కిడాంబి శ్రీకాంత్ క్వార్టర్స్‌కు చేరుకోగా.. హెచ్‌ఎస్ ప్రణయ్ రెండో రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టాడు. గురువారం జరిగిన ప్రీక్వార్టర్స్‌లో శ్రీకాంత్ 23-21, 21-17తో ఎన్‌గుయన్ (ఐర్లాండ్)పై చెమటోడ్చి గెలిచాడు. ప్రణయ్ 9-21, 18-21తో యుషి తనాక (జపాన్) చేతిలో, సతీష్ కుమార్ కరుణాకరన్ 14-21, 16-21తో క్రిస్టో పొపోవ్ (ఫ్రాన్స్) చేతిలో పరాజయం పాలయ్యారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో 21-17, 18-21, 21-15తో ఫ్రాన్స్‌కు చెందిన జూలియన్ మయో-లి పలెర్మోపై గెలిచి ముందంజ వేసింది. మహిళల డబుల్స్‌లో ప్రేరణ అల్వేకర్-మృణ్మయి దేశ్‌పాండే జంట 9-21, 14-21తో హసు హుయ్-లిన్ జి యున్ చేతిలో ఓడింది.

# ఆయుష్‌కు అండర్ 19 పగ్గాలు

**వైభవ్ సూర్యవంశీకి చోటు**

**ఇంగ్లండ్ టూర్‌కు భారత జట్టు ఎంపిక**



న్యూఢిల్లీ: ఐపీఎల్‌లో అదరగొడుతున్న యువ సంచలన బ్యాటర్లు ఆయుష్ మాత్రే, వైభవ్ సూర్యవంశీలపై సెలెక్టర్ల దృష్టి పడింది. వచ్చే నెలలో ఇంగ్లండ్‌లో పర్యటించే భారత అండర్-19 జట్టు కెప్టెన్‌గా మాత్రేను ఎంపిక చేశారు. జూన్ 24 నుంచి జూలై 23 వరకు ఇంగ్లండ్ అండర్-19తో భారత కుర్రాళ్లు ఐదు యూత్ వన్డేలు, రెండు నాలుగు రోజుల టెస్టులు ఆడనున్నారు. జట్టులో మొత్తం 16 మంది ఆటగాళ్లున్నారు. జట్టులో హైదరాబాద్‌కు చెందిన వికెట్ కీపర్ రాపోలు అలంకృత్ స్టాండ్‌బై ఆటగాడిగా ఎంపికయ్యాడు. కాగా వేలంలో అన్‌సోల్డ్‌గా మిగిలిన 17 ఏళ్ల మాత్రే చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గాయపడడంతో జట్టులోకి వచ్చి ఓపెనర్‌గా చెలరేగుతున్నాడు. ఆడిన ఆరు మ్యాచ్‌ల్లోనే 206 పరుగులు సాధించాడు. ఇక 14 ఏళ్ల వైభవ్ విధ్వంసం అందరికీ తెలిసిందే. ఇప్పటికే ఓ మెరుపు శతకం కూడా బాదేయడంతో తనకు అండర్-19 జట్టులో చోటు ద్వారా ప్రమోషన్ లభించినట్టయ్యింది

# మార్ష్ శతక మోత

**లఖ్‌నవూ ఘనవిజయం**

**పూరన్ హాఫ్ సెంచరీ**

**గుజరాత్‌కు ఝలక్**

**రాణించిన షారుక్**

అహ్మదాబాద్: వరుసగా నాలుగు ఓటములతో ప్లేఆఫ్సకు దూరమైన లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ఎట్టకేలకు అదరగొట్టింది. పట్టికలో అగ్రస్థానాన కొనసాగుతున్న గుజరాత్ టైటాన్స్‌ను వారి సొంతగడ్డపైనే దీటుగా ఎదుర్కొంది. ఓపెనర్ మిచెల్ మార్ష్ (64 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్సర్లతో 117) తొలి శతకం సాధించగా.. పూరన్ (27 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సర్లతో 56 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. ఆ తర్వాత బౌలర్లు కూడా కట్టడి చేయడంతో గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో పంత్ సేన 33 పరుగుల తేడాతో టైటాన్స్‌ను మట్టికరిపించింది. అటు గుజరాత్‌కిది కేవలం నాలుగో ఓటమి కాగా.. లఖ్‌నవూ ఆరు విజయాలు, 12 పాయింట్లతో కాస్త మెరుగైంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ 20 ఓవర్లలో 2 వికెట్లకు 235 పరుగులు చేసింది. మార్‌క్రమ్ (36) సహకరించాడు. ఆ తర్వాత ఛేదనలో గుజరాత్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 202 పరుగులు చేసింది. షారుక్ (57), రూథర్‌ఫోర్డ్ (38), గిల్ (35), బట్లర్ (33) రాణించారు. ఓరౌర్కీకి 3, అవేశ్.. బదోనిలకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా మార్ష్ నిలిచాడు. ఇదిలావుండగా క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా గుజరాత్ జట్టు లావెండర్ రంగు జెర్సీలతో బరిలోకి దిగింది.

**షారుక్ పోరాడినా..:** గుజరాత్ బ్యాటింగ్ బలమంతా టాపార్డర్‌పైనే ఆధారపడి ఉంటుంది. కానీ 236 పరుగుల కష్టసాధ్యమైన ఛేదనలో వీరంతా ఓ మాదిరి స్కోరుకే పరిమితమయ్యారు. ఒక్కరు కూడా హాఫ్ సెంచరీ సాధించకపోగా.. తొలి పది ఓవర్‌లోనే ఈ త్రయాన్ని పెవిలియన్‌కు చేర్చి లఖ్‌నవూ బౌలర్లు పైచేయి సాధించారు. అయితే ఈసారి మిడిలార్డర్ ఆదుకునే ప్రయత్నం చేయగలిగింది. ఇన్నింగ్స్ తొలి బంతినే ఓపెనర్ సాయి సుదర్శన్ ఫోర్‌గా మలిచాడు. అటు మూడో ఓవర్‌లో మరో ఓపెనర్ గిల్ హ్యాట్రిక్ ఫోర్లతో ధాటిని కనబర్చాడు. సాయిని పేసర్ ఓరౌర్కీ పెవిలియన్‌కు చేర్చగా.. బట్లర్ ఆరో ఓవర్‌లో 4,6,6,4తో 21 పరుగులు రాబట్టి పవర్‌ప్లేను 67/1తో ముగించాడు. కానీ స్వల్ప వ్యవధిలో ఈ ఇద్దరూ పెవిలియన్‌కు చేరడంతో టైటాన్స్ షాక్‌కు గురైంది. ఇక కష్టమే అనుకున్న వేళ మిడిలార్డర్‌లో రూథర్‌ఫోర్డ్-షారుక్ జోడీ నుంచి ప్రతిఘటన ఎదురైంది. నాలుగో వికెట్‌కు వీరు 86 పరుగులు జత చేశారు. కుదురుకునేందుకు కాస్త సమయం తీసుకున్నా 14వ ఓవర్‌లో 17 రన్స్‌తో ఛేదన వైపు తీసుకెళ్లారు. స్పిన్నర్ షాబాజ్ ఓవర్‌లో రూథర్‌ఫోర్డ్ 4,6 షారుక్ 6తో 19 రన్స్ వచ్చాయి. తర్వాతి ఓవర్‌లోనే షారుక్ 4,6,4 బాదడంతో సమీకరణం 4 ఓవర్లలో 54కు చేరింది. దీంతో మ్యాచ్ ఇరువైపులా మొగ్గుచూపింది. కానీ ఓరౌర్కీ 17వ ఓవర్‌లో నాలుగు పరుగులే ఇచ్చి రూథర్‌ఫోర్డ్, తెవాటియా (2)ల వికెట్లు తీసి ఎల్ఎస్‌జీ శిబిరంలో జోష్ నింపాడు. 19వ ఓవర్‌లో షారుక్ కూడా వెనుదిరగ్గా, అప్పటికే సమీకరణం క్లిష్టంగా మారింది. ఆరు బంతుల్లో 38 పరుగులు చేయాల్సి రావడంతో టైటాన్స్ ఓటమి ఖాయమైంది.



**టాపార్డర్ హవా:** పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించడంతో టాస్ కోల్పోయి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ ఇన్నింగ్స్ దూసుకెళ్లింది. ఎప్పటిలాగే ఓపెనర్లు మార్ష్, మార్‌క్రమ్‌తో పాటు నికోలస్ పూరన్ అదరగొట్టాడు. ఆరంభంలో బంతి అనూహ్యంగా బౌన్స్ కాగా.. మార్ష్‌కు సైతం పలుమార్లు శరీరానికి బంతి తాకడంతో విలవిల్లాడాడు. పవర్‌ప్లేలో పెద్దగా మెరుపులు లేకపోవడంతో ఎల్ఎస్‌జీ 58 రన్స్‌తో ఫర్వాలేదనిపించింది. ఆ తర్వాత మార్ష్ జోరు పెంచాడు. ప్రసిద్ధ్ ఓవర్‌లో 4,6 బాదిన తను స్పిన్నర్ సాయి కిశోర్ ఓవర్‌లో సిక్సర్ సాధించాడు. అయితే చక్కగా కుదురుకున్న ఈ జోడీని పదో ఓవర్‌లో సాయి విడదీశాడు. మార్‌క్రమ్‌ను అవుట్ చేయడంతో తొలి వికెట్‌కు 91 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత మార్ష్-పూరన్ జోడీ టైటాన్స్ బౌలర్లపై విరుచుకుపడింది. పూరన్ తన తొలి బంతినే సిక్సర్‌గా మలిచాడు. ఇక స్పిన్నర్ రషీద్ తొలి ఓవర్‌లో మార్ష్ చెలరేగి 6,4,6,4,4తో 25 పరుగులు రాబట్టాడు. అటు కిశోర్ ఓవర్‌లో 4,6.. సిరాజ్ ఓవర్‌లో 4,6,4తో పూరన్ ఎదురుదాడికి దిగడంతో లఖ్‌నవూ స్కోరు రాకెట్ వేగంతో సాగింది. మరోవైపు మార్ష్ 56 బంతుల్లోనే శతకం పూర్తి చేసుకోగా.. 18వ ఓవర్‌లో రెండు సిక్సర్లు బాది స్కోరును 200 దాటించాడు. ధాటిగా ఆడుతున్న ఈ ఓపెనర్‌ను అర్షద్ ఖాన్ అవుట్ చేయడంతో రెండో వికెట్‌కు 52 బంతుల్లోనే 121 పరుగుల మెరుపు భాగస్వామ్యానికి తెర పడింది. చివరి ఓవర్‌లో పంత్ (16 నాటౌట్) రెండు సిక్సర్లు బాది 20 రన్స్ అందించడంతో లఖ్‌నవూ స్కోరు 230 దాటింది.



# కేన్స్ లో 'విశ్వంభర' బుక్ రిలీజ్ చేసిన నిర్మాత...




మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, విలక్షణ దర్శకుడు వశిష్ట దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న భారీ సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచి ప్రేక్షకుల్లో, అభిమానుల్లో అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. తాజాగా ఈ సినిమా నుంచి ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో టీజర్ వస్తుందని అందరూ భావించగా, దానికి భిన్నంగా 'విశ్వంభర బుక్'ను చిత్ర బృందం విడుదల చేసింది. వివరాల్లోకి వెళితే, 'విశ్వంభర' సినిమా టీజర్‌ను ప్రతిష్టాత్మక కేన్స్ చిత్రోత్సవాల్లో విడుదల చేస్తారని కొద్దిరోజులుగా వార్తలు వస్తున్నాయి. అయితే, అభిమానుల అంచనాలకు భిన్నంగా, చిత్ర నిర్మాత విక్రమ్ 'విశ్వంభర బుక్'ను తాజాగా ఆవిష్కరించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. ఈ పుస్తకం ద్వారా సినిమాలోని ఓ అద్భుత ప్రపంచాన్ని పరిచయం చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ పుస్తకం విడుదల సందర్భంగా, "విశ్వంభర మీ ముందుకు ఓ అద్భుతమైన ప్రపంచాన్ని తీసుకొస్తోంది. ఇంతకీ ఆ బుక్‌లో ఏముందో తెలియాలంటే వెయిట్ చేయండి" అంటూ నిర్మాణ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది, సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తూ. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని దాదాపు రూ. 200 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నట్లు సమాచారం. తెలుగు సినీ చరిత్రలో చిరంజీవి కెరీర్‌లోనే ఇది అత్యంత భారీ బడ్జెట్ చిత్రాల్లో ఒకటిగా నిలవనుంది. అంతేకాకుండా, ఈ సినిమా కోసం ఏకంగా 13 భారీ సెట్లు వేసి, ఒక సరికొత్త లోకాన్ని సృష్టించినట్లు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# నయన్ అప్పుడే మరో అవకాశం..?



కోలీవుడ్ స్టార్ హీరోయిన్ నయనతార ఈమధ్య కాస్త ఫాం కోల్పోయినట్టు అనిపించినా మళ్లీ తిరిగి వరుస ఛాన్స్ లు అందుకుంటుంది. తమిళ్ లోనే కాదు తెలుగులో కూడా నయన్ తిరిగి అవకాశాలు అందుకుంటుంది. మెగాస్టార్ చిరంజీవి అనిల్ రావిపూడి కాంబినేషన్ సినిమాలో నయనతార హీరోయిన్ గా లాక్ అయ్యింది. ఆ సినిమా ఓకే అవ్వడమే ఆలస్యం నయనతారకి తెలుగులో మళ్లీ వరుస ఛాన్స్ లు వస్తున్నట్టు తెలుస్తుంది.
మెగా 157 ఆఫర్ అందుకున్న అమ్మడు ఆ సినిమా లో ఆన్ బోర్డు అని అనౌన్స్ చేయడమే ఆలస్యం మరో ఆఫర్ కూడా అమ్మడికి వచ్చినట్టు తెలుస్తుంది. ఒక క్రేజీ స్టార్ హీరో సినిమాలో నయనతార ని హీరోయిన్ గా తీసుకోవాలని అనుకుంటున్నట్టు తెలుస్తుంది. నయనతార కూడా ఆ మేకర్స్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తుంది. ఐతే ఆ ప్రాజెక్ట్ ఏంటి దాని వివరాలు మాత్రం బయటకు రాలేదు.
తమిళ్ లో స్టార్ గా కొనసాగుతున్న టైం లో కూడా తెలుగు ఆఫర్లను కాదనకుండా చేస్తూ వచ్చింది నయనతార. మన స్టార్స్ అయిన ప్రభాస్, ఎన్ టీ ఆర్ లతో కలిసి పనిచేసిన నయనతార సీనియర్ స్టార్స్ చిరంజీవి బాలకృష్ణ వెంకటేష్ నాగార్జునలతో కలిసి నటించింది. ఐతే కొన్నాళ్లుగా తెలుగు సినిమాలకు దూరంగా ఉన్న ఈ అమ్మడు మళ్లీ చిరు సినిమాతో రీ ఎంట్రీ ఇస్తుంది. ఐతే చిరు సినిమా ఇలా సైన్ చేసిందో లేదో మరో అవకాశం కూడా అమ్మడి తలుపు తట్టిందని తెలుస్తుంది.
నయనతార మెగా సినిమాతో పాటు చేయనున్న ఆ నెక్స్ట్ సినిమా ఏది ఆ ఛాన్స్ ఎవరు అందుకుంటున్నారు అన్నది తెలియాలి ఉంది. ఐతే ఓ పక్క కోలీవుడ్ లో కూడా తన ఫాం ఏమాత్రం తగ్గకుండా కొనసాగిస్తుంది నయనతార. లేడీ సూపర్ స్టార్ ట్యాగ్ లైన్ కి న్యాయం చేస్తూ నయన్ చేస్తున్న సినిమాలు వాటి ఫలితాలు ఆమె ఫ్యాన్స్ ని సూపర్ సాటిస్పై చేస్తున్నాయి. మరి నయన్ దూకుడు చూస్తుంటే మళ్లీ తెలుగు తమిళ్ లో అదరగొట్టేందుకు సిద్ధమవుతుందనిపిస్తుంది. నయన్ తమిళ్ లో కూడా రెండు సినిమాలు చేస్తుంది. వాటితో కూడా మరోసారి తన స్టామినా చూపించాలని ఫిక్స్ అయ్యింది. ఐతే నయన్ తెలుగు రీ ఎంట్రీ ఆమె ఫ్యాన్స్ కి సూపర్ జోష్ అందిస్తుంది.

# ఉస్తాద్ కూడా లైన్ లోకి




పవన్ కళ్యాణ్ సినిమా అంటేనే ప్రేక్షకుల్లో విపరీతమైన క్రేజ్ ఉంటుంది. రాజకీయంగా బిజీగా ఉన్నప్పటికీ సినిమాల మీద తన ఫ్రీక్వెన్సీ తగ్గించని పవన్, ఇప్పుడు మరోసారి కెమెరా ముందుకు వస్తున్నారు. 'గబ్బర్ సింగ్' తరవాత హరీష్ శంకర్ – పవన్ కళ్యాణ్ కాంబోలో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా షూటింగ్ జూన్ నుండి మళ్లీ ప్రారంభం కానుంది. ఈ సినిమా ఇప్పటికే టైటిల్, లుక్ పోస్టర్లతో మాస్ ఫ్యాన్స్ లో హైప్ క్రియేట్ చేసింది. మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం కోసం గత కొంతకాలంగా ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ కి ఇది మంచి గుడ్ న్యూస్. షూటింగ్ ఆలస్యం కావడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన అభిమానులకు, జూన్ షెడ్యూల్‌తో ఈ సినిమా మళ్లీ హై స్పీడ్‌లో వెళ్తుందని మేకర్స్ ప్రకటించారు. తాజాగా విడుదలైన పోస్టర్ పవన్ మాస్ ఇమేజ్‌కు చక్కటి ప్రతిరూపంగా నిలిచింది. రెండు చేతులు కలిపే స్టైల్, డైనమిక్ డిజైన్‌తో విడుదలైన ఈ పోస్టర్ మాస్ హైప్‌ను మళ్లీ రెట్టింపు చేసింది. ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా, సంగీతాన్ని రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ అందిస్తున్నారు. 'గబ్బర్ సింగ్' తరవాత మళ్లీ పవన్ %–% డీఎస్పీ కాంబోకి ఓ బ్లాస్టింగ్ మాస్ ఆల్బమ్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. పవన్ స్టైల్‌కు తగినట్లు స్క్రిప్ట్ డిజైన్ చేసినట్లు సమాచారం. పవన్ రాజకీయ స్థాయిలో ప్రజలతో కలిసే మార్గం, ఆయన నమ్మకాలు.. వీటికి తగ్గట్లు కథ రూపొందించారని బజ్ ఉంది. ఓ భారీ మాస్ ఎంటర్‌టైనర్ గా ఈ సినిమా తెరపై వచ్చేందుకు సిద్ధమవుతోంది. హరీష్ శంకర్ కూడా మళ్లీ తన మార్క్ డైలాగ్ రైటింగ్‌తో పవన్ అభిమానులకు బాక్సాఫీస్ పండగ చూపించనున్నాడు. ఈ ప్రాజెక్ట్ త్వరగా పూర్తిచేసి విడుదల చేసేందుకు మేకర్స్ స్పీడ్ పెంచుతున్నారు. ఈ మధ్య పవన్ కళ్యాణ్ సినిమాలు పొలిటికల్ డీలేలకు గురవుతున్న సందర్భంలో, 'ఉస్తాద్ భగత్ సింగ్' షూట్ రీస్టార్ట్ అవుతుండటం అభిమానుల లోని నిరాశను తొలగించింది. జూన్ షెడ్యూల్‌లో పవన్ పూర్తి డేట్స్ ఇవ్వనుండటంతో కథనం మెరుగ్గా ప్రోగ్రెస్ అవుతుందనడం ఖాయం. ఇక పవన్ %–% హరీష్ కాంబో బలం ఎలా ఉంటుందో తెలియాలి అంటే మరికొంత కాలం ఆగాల్సిందే. ఇప్పటికే హరిహర వీరమల్లు షూటింగ్ పూర్తి చేసిన పవన్ మరోవైపు %గా+% సినిమాకు కూడా ఫినిషింగ్ టచ్ ఇస్తున్నారు. ఈ రెండు సినిమాలు ఇదే ఏడాదిలో వచ్చే అవకాశం ఉంది.

# కేన్స్‌లో సిందూరంతో ఐశ్వర్య రాయ్...

### ఉగ్రవాదంపై పోరుకు ప్రతీక అన్న సెలీనా

?



కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025 వేడుకల్లో భారతీయ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ తన ప్రత్యేకమైన ఆహార్యంతో అందరి దృష్టిని ఆకర్షించారు. మే 21న జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె పాపిటలో సిందూరం ధరించి కనిపించడం విశేషం. సంప్రదాయ భారతీయ ఆభరణాలతో, తెల్లటి చీరలో మెరిసిన ఐశ్వర్య, సిందూరంతో తన లుక్‌ను పూర్తిచేశారు. ఈ ఫోటోలు ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అయ్యాయి. ఐశ్వర్య రాయ్ సిందూరంతో కనిపించడంపై ప్రముఖ నటి సెలీనా జైట్లీ స్పందించారు. సిందూరం ధరించడం వెనుక ఉన్న లోతైన అర్థాన్ని వివరిస్తూ ఆమె సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. కేవలం సంప్రదాయానికే పరిమితం కాకుండా, ఉగ్రవాదం, అసహనం వంటి వాటికి వ్యతిరేకంగా సిందూరం ఒక బలమైన సందేశాన్ని ఇస్తుందని సెలీనా అభిప్రాయపడ్డారు. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో సెలీనా జైట్లీ ఈ విషయంపై స్పందిస్తూ, "ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సిందూరం ట్రెండ్ అవుతోంది. ఇది కేవలం వైవాహిక బంధానికి చిహ్నం మాత్రమే కాదు. భారతదేశపు సామూహిక స్ఫూర్తికి, ప్రేమకు, త్యాగానికి, ప్రతిఘటనకు ఇది ఒక శక్తివంతమైన ప్రతీకగా నిలుస్తోంది. దీని అందం గురించి ప్రపంచం మాట్లాడుకుంటున్నప్పుడు, మనకు దీని అసలు అర్థం గుర్తుండాలి. ఇది పవిత్రమైనది, శక్తివంతమైనది, ఇప్పుడు ఇదొక స్టేట్ మెంట్ కూడా" అని రాసుకొచ్చారు. "సిందూరం అనేది కేవలం వ్యక్తిగత విషయం కాదు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడటానికి, జవాబుదారీతనం డిమాండ్ చేయడానికి, శాంతియుతంగా జీవించే మన హక్కును కాపాడుకోవడానికి ఇది ఒక పిలుపు" అని సెలీనా పేర్కొన్నారు. మనం ప్రేమించే వారిని, కోల్పోయిన వారిని, తిరిగి తీసుకురావడానికి పోరాడుతున్న వారిని సిందూరం ద్వారా గౌరవిస్తామని ఆమె తెలిపారు. "దీన్ని కేవలం సంప్రదాయంగానే కాకుండా, అది సూచించే ప్రతీదాన్ని కాపాడుకుంటామని చేసే ప్రమాణంగా ధరిస్తాం" అని సెలీనా వివరించారు. కాగా, ఐశ్వర్య రాయ్ తన దంతపు రంగు చీరను, సాంప్రదాయ ఆభరణాలను సిందూరంతో జతచేసి కేన్స్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# ధనుష్ హీరోగా అబ్దుల్ కలాం బయోపిక్




భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం వెండితెరపై ఆవిష్కృతం కానుంది. 'కలాం' పేరుతో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్ఠాత్మక బయోపిక్‌లో ప్రఖ్యాత నటుడు, జాతీయ అవార్డు గ్రహీత ధనుష్ ప్రధాన పాత్ర పోషించనున్నారు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు. ఈ వార్త యావత్ భారతీయ సినిమా ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. టాలీవుడ్ నిర్మాత అనిల్ సుంకర కూడా ఈ చిత్ర నిర్మాణంలో పాలు పంచుకుంటుండడంతో తెలుగువారిలోనూ ఈ సినిమాపై ఆసక్తి నెలకొంది. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు సాగిన డాక్టర్ కలాం ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకం. రాకెట్ శాస్త్రంలో నిష్ణాతుడిగా, అలుపెరగని ఆశావాదిగా ఆయన ప్రసిద్ధులు. 'మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన ఆయన, నిరాడంబరమైన కుటుంబం నుంచి వచ్చి గొప్ప ఏరోస్పేస్ శాస్త్రవేత్తగా, దార్శనికుడిగా, ప్రజల రాష్ట్రపతిగా ఎదిగారు. ఆయన ఆత్మకథ 'వింగ్స్ ఆఫ్ ఫైర్' నేటికీ ఎన్నో తరాలకు ప్రేరణనిస్తోంది. ఈ చిత్రంలో డాక్టర్ కలాం పాత్రలో ధనుష్ కనిపించనుండటం విశేషం. 'ఆదిపురుష్' చిత్రంతో వార్తల్లో నిలిచిన ఓం రౌత్ ఈ బయోపిక్‌కు దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమా గురించి దర్శకుడు ఓం రౌత్ మాట్లాడుతూ, "నిజమైన రాజనీతిజ్ఞులు కరవైన ఈ కాలంలో, కలాం గారు రాజకీయాలకు, అల్పత్వానికి అతీతంగా నిలిచారు. విద్య, నైపుణ్యం, స్వదేశీ ఆవిష్కరణల శక్తికి ఆయన ప్రతీక. ఆయన కథను తెరపైకి తీసుకురావడం ఒక కళాత్మక సవాలు, నైతిక, సాంస్కృతిక బాధ్యత. ఇది ప్రపంచ యువతకు, ముఖ్యంగా గ్లోబల్ సౌత్ యువతకు స్ఫూర్తినిచ్చే కథ. ఇది నా జీవితంలో అత్యంత ముఖ్యమైన అనుభవం. ఆయన జీవితం ఒక పాఠం, అది ఎవరైనా, ఎక్కడివారైనా కనెక్ట్ అవుతుంది," అని తెలిపారు. మిసైల్ కార్యక్రమాలు, రాష్ట్రపతి పదవి వెనుక ఉన్న వ్యక్తి, కవి, ఉపాధ్యాయుడు, శాస్త్రాన్ని, ఆధ్యాత్మికతను తన ప్రతి మాటలోనూ ప్రతిఫలించిన కలల మనిషి జీవితాన్ని ఈ చిత్రం ఆవిష్కరించనుంది. ఇది కేవలం రాజకీయ జీవిత చరిత్ర మాత్రమే కాకుండా, నాయకత్వం, దేశ నిర్మాణంపై ఒక లోతైన విశ్లేషణగా ఉంటుందని చిత్ర యూనిట్ చెబుతోంది.

# 'పెద్ది' కోసం హైదరాబాద్‌లో ఊరు



మెగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న పాన్ ఇండియా మూవీ 'పెద్ది'కి ఎనౌన్స్ చేసినప్పుడే భారీ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. రామ్ చరణ్, జాన్వీ కపూర్, దివ్యేందు శర్మ, శివరాజ్ కుమార్, జగపతిబాబు లాంటి కీలక తారాగణం ఉండటంతో ఈ సినిమా ఓ స్పెషల్ క్రేజును సొంతం చేసుకుంది. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వస్తోన్న ఈ మూవీని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. లేటెస్ట్ గా హైదరాబాద్ శివార్లలో వేసిన భారీ విలేజ్ సెట్లో కీలక షెడ్యూల్‌ను ప్రారంభించారు. ఇప్పటికే ఫస్ట్ గ్లింప్స్ తో పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్టుగా సినిమాకు క్రేజ్ ఏర్పడింది. ఇక ఇప్పుడు సినిమా షూటింగ్ స్పీడ్ పెరిగింది. లేటెస్ట్ గా ఒక కీలక ఘట్టంలోకి పెద్ది ఎంట్రీ ఇస్తున్నాడు. సినిమాలో ఓ భారీ యాక్షన్ బ్లాక్, టాకీ పార్ట్‌ను లేటెస్ట్ షెడ్యూల్‌లో చిత్రీకరించనున్నారు. సెట్ డిజైన్ విషయంలో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బుచిబాబు టీమ్, అత్యంత డిటెయిల్డ్ గా గ్రామీణ వాతావరణాన్ని తీర్చిదిద్దింది. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తున్నాయి. స్ట్రాంగ్ గా కనిపిస్తున్న చరణ్ లుక్ లాంగ్ హెయిర్, గడ్డం లుక్ వైరల్‌గా మారింది. యాక్షన్ ఎమోషన్స్‌తో కూడిన ఈ సినిమాలో చరణ్ పాత్రలో చాలా డెప్త్ ఉంటుందని సమాచారం. 'ఉప్పెన' తర్వాత దర్శకుడు బుచ్చిబాబు సానా చేస్తున్న ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, సినిమాటోగ్రాఫీని రత్నవేలు అందిస్తున్నారు. అలాగే నేషనల్ అవార్డ్ విజేత నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు చూసుకుంటున్నారు. మరోవైపు ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా సెట్‌లకు ప్రత్యేక కేరెక్టర్ తీసుకొచ్చారు. రామ్ చరణ్ ఓ రఫ్ అండ్ రస్టిక్ పాత్రలో కనిపించబోతున్న ఈ సినిమా 2026 మార్చి 27న గ్రాండ్‌గా విడుదల కానుంది